జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 194, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ శనివారం -09 - నవంబర్ - 2024

Published From, Srikakulam : Circulated at,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool , Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948

## రేపటి నుంచి న్యాయం చేయలేను : సుప్రీం సీజేఐ భావోద్వేగం



ఢిల్లీ: భారత ప్రధాన న్యాయమూర్తిగా సుప్రీం సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ కి ఇది చివరి రోజు కానుంది. ఇటీవల ఆయన పదవీ కాలం ముగియడంతో ఆ బాధ్యతల నుంచి జస్టిస్ చంద్రచూడ్ తప్పుకోనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చివరి సారిగా సీజేఐ హోదాలో ఆయన తన ప్రసంగాన్ని వినిపించారు. రేపటి నుంచి నేను తీర్పులు జారీ చేయలేను.. మిగతా..2లో

## ఆయువు తీసే రేంజ్‌లో వాయు కాలుష్యం.. కేంద్రం కీలక నిర్ణయం



- ఊపిరి పీల్చుకోనివ్వకుండా ఉక్కిరి బిక్కిరి చేస్తోంది ఎయిర్ పొల్యూషన
- పంజాబ్, హర్యానాలో తగలబెట్టిన పంట వ్యర్థాల నుంచి వస్తున్న కాలుష్యం
- రెండు ఎకరాల్లోపు భూమి ఉన్న రైతులకు 5 వేల రూపాయల జరిమానా

## విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన ఆసీస్ దిగ్గజం గ్రెగ్ చాపెల్



- రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలకు అసలుసిసలైన పరీక్ష అని విశ్లేషించిన ఆసీస్ మాజీ దిగ్గజం
- వారసత్వాన్ని నిర్ణయించే సిరీస్ అని విశ్లేషణ
- రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, స్టీవ్ స్మిత్‌లకు కాలంతో అసలుసిసలైన యుద్ధమని వ్యాఖ్య

ఢిల్లీ: భారత్-ఆస్ట్రేలియా జట్ల మధ్య నవంబర్ 22 నుంచి జరగనున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీకి ముందు టీమిండియా స్టార్ బ్యాటర్లు

## పాకిస్థాన్ కాదు.. 7 సముద్రాలు దాటినా వదలను.. జగన్ వార్నింగ్ ?



- సరస్వతి సిమెంట్ కంపెనీ భూములను పరిశీలించి చేసిన పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలకు కౌంటర్
- అధిక ధర చెల్లించి రైతుల వద్ద భూములను కొనుగోలు చేశారని స్పష్టం
- సిమెంట్ ఫ్యాక్టరీకి నీళ్లు, కరెంటు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత

# అసెంబ్లీకి వస్తున్నారా అంటే జగన్ పక్కా క్లారిటీ ఇచ్చేశారు !

జగన్ మాత్రం వైసీపీ మొత్తం బాయ్ కాట్

- వైసీపీ విపక్షంలోకి వచ్చి 11 సీట్లకే పరిమితం అయ్యాక అసెంబ్లీ కి వెళ్లడం లేదు
- ప్రతిపక్షంగా గుర్తిస్తే విపక్ష నేతకు మైకు తప్పనిసరిగా ఇవ్వాల్సి ఉంటుంది
- అసెంబ్లీ సమావేశాలు అంటే అందరికీ తక్కున వైసీపీ గుర్తుకు వస్తోంది
- సభకు వెళ్ళినా ఉపయోగం లేదని వైసీపీ అధినేత ఒక కచ్చితమైన నిర్ణయాని కి



అమరావతి : ఏపీ శాసన సభ సమావేశాలు ఈ నెల 11 నుంచి మొదలు కానున్నాయి. మొత్తం పది రోజులకు పైగా ఈ శాసన సభ బడ్జెట్ సెషన్ జరగనుంది. పూర్తిస్థాయి బడ్జెట్ ని మిగతా..2లో

## శివాజీ పుట్టిన గడ్డ మీద నుంచి చెబుతున్నా... ఆర్టికల్ 370ని పునరుద్ధరించే ప్రసక్తి లేదు: అమిత్ షా



- నాలుగు తరాలు వచ్చినా ఆర్టికల్ 370ని తిరిగి తెచ్చే ప్రసక్తి లేదని స్పష్టీకరణ
- కశ్మీర్ ఇండియాలో బాగం కాదు అనేలా ఆర్టికల్ 370 ఉందన్న అమిత్ షా
- ఆర్టికల్ 370 రద్దుతో జమ్ము కశ్మీర్‌లో శాంతి నెలకొందని వ్యాఖ్య

ఢిల్లీ: జమ్ము కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కలిగించే ఆర్టికల్ 370ని పునరుద్ధరించే ప్రసక్తి లేదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తేల్చి చెప్పారు.

## తప్పు చేస్తే పెద్దపెద్దవాళ్లే జైలుకు వెళ్లారు... కేటీఆర్ ఎంత?: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



- అమెరికాలో చదువుకున్న కేటీఆర్‌కు కనీసం బుద్ధి లేదన్న మంత్రి
- కవితకు బెయిల్ వస్తుందని తెలిసి రెండ్రోజులు ముందే ఢిల్లీకి వెళ్లారని వ్యాఖ్య
- బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని విమర్శ

## నా అరెస్ట్ కోసం రేవంత్ రెడ్డి ఉవ్విళ్లూరుతున్నారు: కేటీఆర్ ట్వీట్



- 'సుంకిశాల ఘటనలో కాంట్రాక్టర్‌పై చర్యలేవి' అంటూ వచ్చిన వార్తను జత చేసిన కేటీఆర్
- సుంకిశాల ఘటనలో మేఘా కృష్ణారెడ్డిని బ్లాక్ లిస్ట్‌లో పెట్టే దమ్ముందా? అని ప్రశ్న
- మేఘా కృష్ణారెడ్డిని అరెస్ట్ చేసే దమ్ముందా? అని కేటీఆర్ నిలదీత

# మూసీ పునరుజ్జీవ సంకల్ప యాత్ర.. భారీ ప్లాన్ చేసిన సీఎం రేవంత్

- సంగెం నుంచి భీమలింగం వరకు 2.5 కిలోమీటర్ల పాదయాత్ర చేయనున్నారు
- తన జన్మదినం నవంబర్ 8 నుంచి క్షేత్ర స్థాయి పర్యటనలకు సీఎం రేవంత్ శ్రీకారం చుట్టారు
- మూసీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు కూడా ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేకంగా ప్రాజెక్టు కోసం డిజైన్
- ఈనెల 8 నుంచి మూసీ పునరుజ్జీవన ప్రజా చైతన్య పాదయాత్రను చేసేందుకు సీఎం రేవంత్ సిద్ధం



యాదాద్రి: మూసీ పునరుజ్జీవ సంకల్ప పాదయాత్రను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇవాళ(శుక్రవారం) ప్రారంభించారు. వలిగొండ మండలం సంగెం నుంచి సీఎం రేవంత్ పాదయాత్ర చేపట్టారు. సంగెం నుంచి భీమలింగం వరకు 2.5 కిలోమీటర్ల పాదయాత్ర చేయనున్నారు.

# కేసీఆర్... జగన్ ఇద్దరూ ఇద్దరే సుమా !

- ఇద్దరినీ కలవడం మంత్రులకూ ఎమ్మెల్యేలకూ కష్టసాధ్యం అన్న మాట వినిపించేది
- ఇలా అనేక విషయాలలో ఈ ఇద్దరికీ పోలికలు చెబుతారు
- కేసీఆర్ అసెంబ్లీకి రాకుండానే ఏడాదిగా గడుపుతున్నారు
- మొత్తానికి బడ్జెట్ సెషన్ కి వెళ్లమని జగన్ తేల్చడంతో విపక్ష నేతగా ఉండగా సభకు వెళ్లదలచుకోలే
- ఈసారి బీఆర్ ఎస్ అధికారంలోన్ అధికాకి వస్తే వారసులకు చాన్స్ ఉంటుంది



అమరావతి : ఒకే సమయంలో ఇద్దరూ రెండు తెలుగు రాష్ట్రాలకూ సీఎంలుగా పనిచేశారు. ఆ టైమ్ లో అనేక సార్లు భేటీలు కూడా వేశారు. ఈ ఇద్దరికీ వయసులో ఎంతో తేడా ఉన్నా కూడా అచ్చం అన్నదమ్ములే అని అంతా అనుకున్నారు.

## పర్యాటక రంగంలో మరో అద్భుతం.. విజయవాడ-శ్రీశైలం మధ్య సీ ప్లేన్?



ఢిల్లీ : పర్యాటకానికి సాంకేతిక సొబగులు అద్దుతోంది ఏపీ సర్కార్. పర్యాటకులకు మరుపురాని అనుభూతి పంచేందుకు సమాయత్తమవుతోంది. పర్యాటక రంగంలో మరో విప్లవం.. ఎస్.. మొన్న డ్రోన్‌షోతో ఆకట్టుకున్న ఏపీ ప్రభుత్వం మరో ప్రయోగానికి రెడీ అయ్యింది. ఈనెల 9న విజయవాడ పున్నమిఘాట్ నుంచి మిగతా..2లో

## యాదగిరిగుట్టకు సంబంధించి రేవంత్ ప్రభుత్వం కీలక నిర్ణయాలు



- యాదాద్రి పేరును యాదగిరిగుట్టగా మార్చాలని సీఎం ఆదేశాలు
- టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలన్న సీఎం
- గోసంరక్షణకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచన

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

శనివారం - 09 - నవంబర్ - 2024

# రేపటి నుంచి న్యాయం చేయలేను : సుప్రీం సీజేఐ భావోద్వేగం

మొదటి పేజి తరువాయి

కానీ, నేను సంతృప్తిగా ఉన్నాను అంటూ ఆయన అన్నారు. 2022, నవంబర్ 9న పదవీ బాధ్యతలు స్వీకరించిన ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ రెండేళ్ల పదవీకాలం (శుక్రవారం)న ముగిసింది. ఈరోజు ఆయన తన పదవికి వీడ్కోలు పలుకుతున్నారు. మొన్న సాయంత్రం తన రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌తో జరిగిన ఓ మధురమైన క్షణాన్ని సీజేఐ గుర్తుచేసుకుంటూ, "సెరిమోనియల్‌ని ఎప్పుడు ప్రారంభించాలని నా రిజిస్ట్రార్ జ్యుడిషియల్‌ని అడిగినప్పుడు, పెండింగ్‌లో ఉన్న చాలా వస్తువులను తీసుకునే వీలు కల్పిస్తుందని భావించి మధ్యాహ్నం 2 గంటలకని చెప్పాను. కానీ ఆ తర్వాత నాకే సందేహంగా అనిపించింది. శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు ఎవరైనా వస్తారా లేదా నన్ను నేనే తెరపై చూసుకోవాల్సి వస్తుందా అని అనిపించింది అని అన్నారు. తన కెరీర్‌ను ప్రతిబింబిస్తూ.. న్యాయమూర్తుల పాత్ర యాత్రికులతో సమానమని, సేవ చేయాలనే నిబద్ధతతోనే తాము కూడా ప్రతిరోజూ కోర్టుకు వస్తుంటామని వివరించారు. మనం చేసే పని వల్ల కేసులు బనాయించవచ్చు లేదా పరిష్కరించవచ్చు అని ఆయన అన్నారు. "ఈ న్యాయస్థానాన్ని అలంకరించిన గొప్ప న్యాయమూర్తులకు నివాళులు అర్పిస్తున్నాను. జస్టిస్ సంజీవ్ ఖన్నా వంటి సమర్థుల చేతుల్లో ధర్మాసనాన్ని బదిలీచేయడం నాకెంతో భరోసానిచ్చింది" అంటూ జస్టిస్ చంద్రచూడ్ అన్నారు.

## ఆయువు తీసే రేంజ్‌లో వాయు కాలుష్యం..

# కేంద్రం కీలక నిర్ణయం

ఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీని కాలుష్యం కమ్మేస్తోంది. ఎక్కడ చూసినా మసక మసకగానే కనిపిస్తోంది. ఉదయం పదైనా సూర్యుడు కనిపించని పరిస్థితులున్నాయక్కడ. దీంతో నగరవాసులు నరకం చూస్తున్నారు. బయట అడుగు పెట్టాలంటేనే బెంబేలెత్తిపోతున్నారు. అంతలా ఊపిరి పీల్చుకోనివ్వకుండా ఉక్కిరి బిక్కిరి చేస్తోందీ ఎయిర్ పొల్యూషన్. దీనికి తోడు పక్కనే ఉన్న పంజాబ్, హర్యానాలో తగలబెట్టిన పంట వ్యర్థాల నుంచి వస్తున్న కాలుష్యం ఢిల్లీని మరింత భయభ్రాంతులకు గురిచేస్తోంది. ఇటు కాలుష్య నియంత్రణకు ఎన్ని చర్యలు చేపట్టినా, సుప్రీంకోర్టు పలుమార్లు సీరియస్ అయినప్పటికీ ఎలాంటి ఫలితం ఉండట్లేదు. దీంతో కేంద్ర ప్రభుత్వం కాలుష్య నివారణకు కీలక నిర్ణయం తీసుకుంది.పంట వ్యర్థాలను దహనం చేయాలంటే వణుకుపుట్టేలా జరిమానాలను రెట్టింపు చేస్తూ నిబంధనలను సవరించింది కేంద్ర ప్రభుత్వం. 30 వేల వరకూ జరిమానాను పెంచేసింది. కేంద్ర నిబంధనల ప్రకారం.. రెండు ఎకరాల్లోపు భూమి ఉన్న రైతులకు 5 వేల రూపాయల జరిమానా విధించనున్నారు. రెండు నుంచి ఐదు ఎకరాల మధ్య ఉన్న వారికి 10 వేలు, ఐదెకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న రైతులకు 30 వేల వరకూ జరిమానా విధించనున్నట్లు కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. మరి కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై పంజాబ్, హర్యానా రైతులు ఎలా స్పందిస్తారు..? గతంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన పలు వ్యవసాయ చట్టాలను వ్యతిరేకించిన రైతు సంఘాలు ఈ నిర్ణయంపై ఎలా రియాక్ట్ అవుతారన్నది ఆసక్తికరంగా మారింది%#.!

## విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన ఆసీస్ దిగ్గజం గ్రెగ్ చాపెల్

మొదటి పేజి తరువాయి

విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల ఫామ్‌పై చర్చ నడుస్తోంది. న్యూజిలాండ్‌తో ఇటీవల జరిగిన 3 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో ఇద్దరూ దారుణంగా విఫలమవ్వడమే ఇందుకు కారణంగా ఉంది. స్వదేశంలో గత పది ఇన్నింగ్స్‌లలో కోహ్లీ 192, రోహిత్ 133 పరుగులు మాత్రమే సాధించారు. దీనిని బట్టి వీరిద్దరూ ఎంత పేలవమైన ఫామ్‌ను కొనసాగిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఫామ్‌లోకి రాలేక సతమతమవుతున్న వీరిద్దరిపై ఆస్ట్రేలియా మాజీ క్రికెట్ దిగ్గజం గ్రెగ్ చాపెల్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల తాను ఔట్ అవుతున్న తీరు పట్ల విరాట్ కోహ్లీ విసుగు చెంది ఉంటాడని, అయితే బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో పరుగుల దాహంతో ఆడే అవకాశం ఉందని ఆస్ట్రేలియా ఆటగాళ్లను చాపెల్ హెచ్చరించారు. " కోహ్లీ విషయానికి వస్తే.. అతడు తిరిగి పుంజుకోవాలి. అసమానమైన ప్రతిభ, అంకితభావం, అత్యున్నత ప్రమాణాలకు మారుపేరైన కోహ్లీకి ఇటీవలి చెత్త ప్రదర్శన చిరాకు కలిగిస్తుంది. అయితే కోహ్లీని గొప్ప ఆటగాడిగా నిలిపిన దూకుడుకి ఇప్పుడు సహనం, ఫోకస్ తోడవుతాయి. ప్రస్తుత తరంలో గొప్ప ఆటగాడినని చాటిచెప్పేందుకు కోహ్లీ పరుగుల దాహంతో ఈ సిరీస్‌లో అడుగుపెడతాడు" అని గ్రెగ్ చాపల్ అన్నారు. 'సిడ్నీ మార్నింగ్ హెరాల్డ్'కి రాసిన కాలమ్‌లో ఆయన పేర్కొన్నారు. ఇక రోహిత్ శర్మ విషయానికొస్తే... భారత కెప్టెన్ ముందుండి జట్టుని నడిపించాల్సి ఉంటుందని చాపెల్ అభిప్రాయపడ్డారు. "కెప్టెన్‌గా నాయకత్వం ఒత్తిడిని ఎదుర్కొంటూ వ్యక్తిగత ఫామ్‌ను కొనసాగించాల్సి ఉంటుంది. భారత్ రాణించాలంటే రోహిత్ శర్మ బ్యాలెన్స్ చేసుకొని ఆడాలి. ఈ టెస్ట్ సిరీస్ క్రికెట్‌లో మరో అధ్యాయం కంటే ఎక్కువని చెప్పాలి. ఎందుకంటే అత్యంత నైపుణ్యం కలిగిన ఆటగాళ్లకు ఇది పరీక్ష" అని చాపెల్ వ్యాఖ్యానించారు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల వారసత్వాన్ని బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ నిర్వచిస్తుందని అన్నారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, స్టీవ్ స్మిత్‌లకు కాలంతో అసలుసిసలైన యుద్ధమని అన్నారు.

## పాకిస్థాన్ కాదు..7 సముద్రాలు దాటినా వదలను.. జగన్ వార్నింగ్ ?

అమరావతి : ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పైన, వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంచలన వాక్యాలు చేశారు. అసలు పవన్ కళ్యాణ్ మంత్రిగా ఎలా అయ్యారని, ఆయనకు కొంచమైనా తెలివి ఉందా లేదా అని పేర్కొన్నారు. తాడేపల్లి నివాసంలో గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ఇటీవల సరస్వతి సిమెంట్ కంపెనీ భూములను పరిశీలించి చేసిన పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. సరస్వతి భూముల్లో ఎలాంటి అక్రమాలు జరగలేదని స్వయానా తహసిల్దార్ చెప్పాడని వెల్లడించారు. అధిక ధర చెల్లించి రైతుల వద్ద భూములను కొనుగోలు చేశారని స్పష్టం చేశారు. పర్యావరణ శాఖకు మంత్రిగా ఉండి వాస్తవాలు తెలుసుకోకుండా భూముల లీజు గురించి తప్పుగా మాట్లాడడం దౌర్భాగ్యకరమంటూ హేళన చేశారు. 2014లోనే కేంద్ర భూముల లీజును 50 సంవత్సరాలకు పెంచిందని గుర్తు చేశారు. సిమెంట్ ఫ్యాక్టరీకి నీళ్లు, కరెంటు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నాడు. సరస్వతి భూములపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపణలు చేశాడు. మాజీ మంత్రివైయస్ జగన్మోహన్ రెడ్డి ఏకపక్షంగా తమ వాళ్లపై కేసులు నమోదు చేస్తున్న పోలీసులకు, అధికారులకు గట్టిగా వార్నింగ్ ఇచ్చారు. అన్యాయంగా, అధర్మంగా తమ పార్టీ సోషల్ మీడియా యాక్టివిస్టులు, నాయకులపై కేసులు పెడుతున్న అధికారులు.... ఎల్లకాలం ఈ ప్రభుత్వమే ఉండదని గుర్తుంచుకోవాలని వైయస్ జగన్మోహన్ రెడ్డి స్ట్రాంగ్ గా వార్నింగ్ ఇచ్చారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్యాయంగా ప్రవర్తించిన అధికారులను సప్త సముద్రాల అవతల ఉన్న తీసుకొచ్చి చట్టం ముందు దోషులుగా నిలబెడతామని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన తిరుపతి ఎస్పీ సుబ్బారాయుడి గురించి ప్రత్యేకంగా ప్రస్తావించడం విశేషం. తెలంగాణ నుంచి తీసుకొచ్చి తిరుపతి ఎస్పీగా నియమించాడన్నారు. ప్రభుత్వం పోగానే మళ్ళీ తెలంగాణకు వెళ్ళొచ్చని సుబ్బారాయుడు అనుకుంటున్నాడని, అవన్నీ కుదరవని జగన్ తేల్చి చెప్పేశారు. డీజీపీ ద్వారక తిరుమలరావు టీడీపీ కార్యకర్తలా మాట్లాడుతున్నారని జగన్ విమర్శలు చేశాడు.

# నా అరెస్ట్ కోసం రేవంత్ రెడ్డి ఉవ్విళ్లూరుతున్నారు: కేటీఆర్ ట్వీట్



హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అరెస్ట్ కోసం ఉవ్విళ్లూరుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సుంకిశాల ఘటనలో తనను టార్గెట్ చేసే ప్రయత్నాలు చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. 'సుంకిశాల ఘటనలో కాంట్రాక్టర్‌పై చర్యలేవి?' అంటూ వెలుగు పత్రికలో వచ్చిన వార్తను తన ట్వీట్‌లో జత చేశారు. తన అరెస్ట్ కోసం సీఎం వేచి చూస్తున్నారని కేటీఆర్ అన్నారు. కానీ సుంకిశాల ఘటనలో మేఘా కృష్ణారెడ్డిని బ్లాక్ లిస్ట్ చేయడానికి ప్రభుత్వానికి దమ్ముందా? మేఘా కృష్ణారెడ్డిని అరెస్ట్ చేయడానికి దమ్ముందా? ఆ ఆంధ్రా కాంట్రాక్టర్‌ని తన ఈస్ట్ ఇండియా కంపెనీని కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి తీసేయడానికి దమ్ముందా? ప్రైవాటిని చేసే దమ్ముందా? లేదా? చెప్పాలని ప్రశ్నల వర్షం కురిపించారు. ఓ ముఖ్యమంత్రి అయి ఉండి 'మేఘా'కు గులాంగిరీ చేస్తున్నాడని ధ్వజమెత్తారు.

**అరెస్ట్‌లను ఖండిస్తున్నా: కేటీఆర్**

సీఎం రేవంత్ రెడ్డి ఈరోజు చేస్తున్న మూసీ పాదయాత్ర నేపథ్యంలో పోలీసులు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులను, కార్యకర్తలను అరెస్ట్ చేశారని కేటీఆర్ మండిపడ్డారు. ఈ అరెస్ట్‌లను ఎక్స్ వేదికగా ఆయన ఖండించారు. ప్రజాపాలన అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి, మంత్రులు పర్యటనలు చేసిన ప్రతిసారి తమ పార్టీ నేతలను ముందస్తు అరెస్ట్‌లు, హౌస్ అరెస్ట్‌ల పేరుతో నిర్బంధానికి గురిచేయడం అలవాటుగా మారిందని ధ్వజమెత్తారు. ప్రధాన ప్రతిపక్షంగా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే తమ నేతల హక్కుని ప్రభుత్వం కాలరాస్తోందన్నారు. ఎన్ని నిర్బంధాలకు గురిచేసినా... కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతిపై, హామీల అమలు వైఫల్యంపై నిరంతరం ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. నిర్బంధంలోకి తీసుకున్న తమ పార్టీ నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ కేటీఆర్ చేశారు.

# అసెంబ్లీకి వస్తున్నారా అంటే జగన్ పక్కా క్లారిటీ ఇచ్చేశారు !

మొదటి పేజి తరువాయి



ప్రభుత్వం ఈసారి సభలో ప్రవేశపెట్టనుంది. అలాగే కీలకమైన అనేక బిల్లులు కూడా సభ ముందుకు వస్తున్నాయి. అసెంబ్లీ సమావేశాలు అంటే అందరికీ ఠక్కున వైసీపీ గుర్తుకు వస్తోంది. వైసీపీ విపక్షంలోకి వచ్చి 11 సీట్లకే పరిమితం అయ్యాక అసెంబ్లీ కి వెళ్లడం లేదు. జగన్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసినపుడు ఒకసారి వెళ్లారు. గవర్నర్ కొత్త సభను ఉద్దేశించి ప్రసంగి ంచినపుడు మరోసారి వెళ్లారు.ఆ మీదట ఆయన అసెంబ్లీకి దూరంగా ఉంటున్నారు. తనతో పాటు ఎమ్మెల్యేలను దూరంగా ఉంచుతున్నారు. ఇదిలా ఉంటే తాజాగా జగన్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులు జగన్ ని అసెంబ్లీకి వస్తున్నారా అని అడిగారు. దానికి ఆయన పక్కాగా క్లారిటీ ఇచ్చేశారు. తాను అసెంబ్లీకి రావడంలేదు అని జగన్ క్లియర్ కట్ గా చెప్పేశారు. అసెంబ్లీలో ఏకైక ప్రతిపక్షంగా వైసీపీ ఉందని, కానీ వైసీపీని విపక్షంగా గుర్తించడానికి ప్రభుత్వానికి ఇష్టం లేదని ఆయన అన్నారు. ప్రతిపక్షంగా గుర్తిస్తే విపక్ష నేతకు మైకు తప్పనిసరిగా ఇవ్వాల్సి ఉంటుందని ఆయన అన్నారు. ప్రభుత్వాన్ని ఎక్కడ గట్టిగా నిలదీస్తామో అన్న భయంతోనే ప్రతిపక్షం గుర్తింపు మైకూ ఇవ్వకుండా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అందుకే సభకు వెళ్లకపోవడమే ఉత్తమమని అన్నట్లుగా జగన్ మాట్లాడారు. అయితే టీడీపీ కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో తీసుకునే ప్రతి నిర్ణయం మీద ప్రవేశపెట్టే ప్రతీ బిల్లు మీద మీడియా సమావేశం పెట్టి వారిని ధీటుగా ప్రశ్నిస్తామని అన్నారు. అంటే మీడియా సమావేశాల ద్వారానే ప్రభుత్వాన్ని నిలదీస్తామని జగన్ అంటున్నారు అన్న మాట. సభకు వెళ్ళినా ఉపయోగం లేదని వైసీపీ అధినేత ఒక కచ్చితమైన నిర్ణయానికి వచ్చినట్లుగా ఉన్నారు . దీంతో ఈసారి కూడా జగన్ సభలో కనిపించరని అంటున్నారు. ఇక ఆయన పార్టీ తరఫున ఈసారి ఎక్కువ మంది కొత్తవారు ఎన్నిక అయ్యారు. వారంతా కూడా అసెంబ్లీకి దూరం కావాల్సిందే అని అంటున్నారు. జగన్ అసెంబ్లీకి వెళ్లకపోయినా తన ఎమ్మెల్యేలను అయినా సభకు పంపిస్తే కొంతలో కొంత ప్రజా వాణిని వైసీపీ తరఫున వినిపించినట్లుగా ఉంటుందని అంటున్నారు. కానీ జగన్ మాత్రం వైసీపీ మొత్తం బాయ్ కాట్ అని అంటున్నారు. మీడియా ద్వారానే ప్రభుత్వాన్ని నిలదీస్తే ఎన్నుకున్న ప్రజలకు న్యాయం జరుగుతుందా అన్న ప్రశ్నలు వస్తున్నాయి. అయితే తమ పార్టీని ప్రధాన ప్రతిపక్షంగా జగన్ గుర్తించమని కోరుతున్నారు. తనకు ప్రతిపక్ష నేత హోదా కావాలని అది కూడా ప్రజా సమస్యల కోణంలోనే అని ఆయన అంటున్నారు. అయితే 18 మంది ఎమ్మెల్యేలు ఉంటేనే తప్ప విపక్ష హోదా ఇవ్వలేమని ప్రభుత్వం అంటోంది. మొత్తం మీద చూస్తే జగన్ అసెంబ్లీకి కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండగా వస్తారా అన్నది మాత్రం చర్చగా ఉంది. దానికి జవాబు కూడా రారు అని అనుకోవాల్సి ఉంటుందేమో.

# కేసీఆర్...జగన్ ఇద్దరూ ఇద్దరే సుమా !

మొదటి పేజి తరువాయి



అది సెటైరికల్ గా కూడా అన్న సందర్భాలు ఎన్నో. / ఎందుకంటే ఇద్దరికీ ఎన్నో పోలికలు ఉన్నాయని చెబుతారు. ఇద్దరూ సీఎంలుగా ఉన్న టైమ్ లో తమ రాజ ప్రాసాదాలను దాటి బయటకు వచ్చిన దాఖలాలు లేవు. ఇద్దరూ జనాలకూ పార్టీ జనాలకు దూరం పాటించారు. ఇద్దరినీ కలవడం మంత్రులకూ ఎమ్మెల్యేలకూ కష్టసాధ్యం అన్న మాట వినిపించేది.ఇక ఇద్దరూ నిర్ణయాలు తీసుకోవడంలోనూ ఒకేలా ఉంటారు. తమకు తట్టిన ఆలోచనలతోనే ముందుకు సాగుతారు అని అంటారు. సిట్టింగులు అందరికీ టికెట్లు ఇచ్చి కేసీఆర్ 2023 ఎన్నికల్లో ఓటమి పాలు అయితే ఏపీలో 2024లో వైసీపీ అధినేత జగన్ సగానికి సగం మంది సిట్టింగులకు టికెట్లు సొంత నియోజకవర్గాలలో ఇవ్వకుండా కొందరికి బదిలీలు మరి కొందరికి అసలు ఇవ్వకుండా చేసి ఓటమిని తెచ్చుకున్నారు అని అంటారు. ఇలా అనేక విషయాలలో ఈ ఇద్దరికీ పోలికలు చెబుతారు. ఇక ఇద్దరూ భారీ ఓటమిని మూటకట్టుకున్నాక కూడా తమదైన శైలిలోనే రాజకీయాలు చేస్తున్నారు అని అంటున్నారు. కేసీఆర్ అసెంబ్లీకి రాకుండానే ఏడాదిగా గడుపుతున్నారు అని అంటున్నారు. ఆయన తరఫున ఎమ్మెల్యేలు సభకు వస్తున్నారు. అక్కడికి అది ఒకింత ఊరటగా చెప్పుకోవాలి. ఏపీలో చూస్తే గత ఆరు నెలలలో రెండు సార్లు అసెంబ్లీ సమావేశం అయితే జగన్ రెండు సార్లు మొదటి రోజు కొద్ది గంటలు మాత్రమే ఉండి వెళ్ళిపోయారు. మూడవసారి బడ్జెట్ సెషన్ కి సిద్ధం అవుతున్న వేళ అసెంబ్లీకి రాను అని ఆయన మీడియా ముఖంగా చెప్పేశారు. ఇలా అటు కేసీఆర్ ఇటు జగన్ ఒకే విధంగా వ్యవహరిస్తున్నారు అని అంటున్నారు అని అంటున్నారు. గతంలో 23 సీట్లకే పరిమితం అయినా చంద్రబాబు అసెంబ్లీకి దాదాపుగా మూడేళ్ల పాటు వచ్చారని గుర్తు చేస్తున్నారు. అదే విధంగా గతంలో తెలంగాణా అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా లేకపోయినా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు హాజరయ్యారు అని కూడా చెబుతున్నారు. చట్ట సభల ద్వారా నాయకులు మాట్లాడినపుడే మరింత ప్రజాదరణ దక్కుతుందని అంటున్నారు. అంతే కాదు చట్ట సభలలో ప్రతిపక్షం ఉంటేనే రాణింపు ఉంటుందని కూడా అంటున్నారు. జగన్ అయినా కేసీఆర్ అయినా తాము సీఎంలుగా ఉన్నపుడు సభను మంచి మెజారిటీ ఉంది అన్న భావంతో పూర్తి ఆధిపత్యంతో నడిపారు అని అంటున్నారు. దాంతో ఇపుడు ఓడలు బళ్ళు అయిన వేళ సభకు వెళ్తే అధికార పక్షానికి కార్నర్ అవుతామన్న ఆలోచనతోనే రావడం లేదా అన్న చర్చ కూడా ఉంది. అయితే సభకు వెళ్లడం వల్ల జగన్ కేసీఆర్ లకే మేలు అని అంటున్నారు. రాజకీయంగా వారికే అడ్వాంటేజ్ అవుతుందని అంటున్నారు. సభలో ప్రభుత్వాన్ని ప్రజా సమస్యల మీద నిలదీయడం ద్వారా జనం మద్దతుని పొందవచ్చు అని అంటున్నారు. అదే సమయంలో ప్రభుత్వం నుంచి ఏమైనా విమర్శలు వచ్చినా లేక సర్కార్ పెద్దలు కార్నర్ చేసినా జనంలో కావాల్సినంత సానుభూతి కూడా దక్కుతుందని అంటున్నారు. ఇలా సభకు వెళ్లడం వల్ల బోలెడు ప్రయోజనాలు ఉన్నా కూడా రాకుండా ఉండిపోవడం నిజంగా పొరపాటే అని అంటున్నారు. సభకు వెళ్లకపోవడం వల్ల జనంలోకి రాంగ్ సిగ్నల్స్ పంపించిన వారు అవుతున్నారు అని అంటున్నారు. కేసీఆర్ అయితే రెండు సార్లు సీఎం గా చేశారు. ఈసారి బీఆర్ ఎస్ అధికారంలోస్ అధికాకి వస్తే వారసులకు చాన్స్ ఉంటుంది. అందువల్ల అటు హరీష్ రావు, కేటీఆర్ సభకు వెళ్తున్నారు. జగన్ విషయం అలా కాదు ఆయనే మళ్లీ సీఎం అవుతారు. కాబట్టి కేసీఆర్ కంటే ఆయనకే అసెంబ్లీకి వెళ్లడం ఇంకా ముఖ్యమన్న చర్చ కూడా ఉంది. మొత్తానికి బడ్జెట్ సెషన్ కి వెళ్లమని జగన్ తేల్చడంతో విపక్ష నేతగా ఉండగా సభకు వెళ్లదలచుకోలేదని ఆయన చెప్పేశారు అని

## తప్పు చేస్తే పెద్దపెద్దవాళ్లే జైలుకు వెళ్లారు... కేటీఆర్ ఎంత?: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

హైదరాబాద్ : తప్పు చేస్తే పెద్దపెద్ద వాళ్లే జైలుకు వెళ్లారు... ఇక కేటీఆర్ ఎంత? అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... అమెరికాలో చదువుకున్న కేటీఆర్‌కు కనీసం బుద్ధి లేదన్నారు. మద్యం పాలసీ కేసులో అరెస్టైన కవితకు బెయిల్ వస్తుందని ముందే తెలియడంతో కేటీఆర్, బీఆర్ఎస్ నాయకులు రెండు రోజులు ముందే ఢిల్లీకి వెళ్లారని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని ఆరోపించారు. ఆ రెండు పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వంపై అర్థంలేని విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.

మూసీ పునరుజ్జీవ సంకల్ప యాత్ర సభలో కోమటిరెడ్డి...


సీఎం రేవంత్ రెడ్డి తన పుట్టినరోజు వేడుకలను మూసీ నది పక్కన చేసుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉందని కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మూసీ పునరుజ్జీవ సంకల్ప యాత్ర ముగిసిన అనంతరం నాగిరెడ్డిపల్లిలో జరిగిన బహిరంగ సభలో కోమటిరెడ్డి మాట్లాడుతూ... బీఆర్ఎస్ నాయకులు ఉద్యమం సమయం నుంచి నాటకాలు ఆడుతూనే ఉన్నారని మండిపడ్డారు. ఉద్యమం సమయంలో తనకు అగ్గిపెట్టె దొరకలేదని హరీశ్ రావు అన్నారని... ఆ రోజు మనం నమ్మి ఉండవచ్చు... కానీ ఇప్పుడు నమ్మే పరిస్థితి లేదన్నారు. మూసీ ప్రక్షాళన చేస్తామంటే డోజర్లకు అడ్డం పడతామని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారని... అలా వస్తే వారి మీది నుంచి డోజర్లను పోనిస్తామని హెచ్చరించారు. తనను జైలుకు పంపిస్తే యోగా చేసి, పాదయాత్ర చేస్తానని కేటీఆర్ చెబుతున్నారని, కానీ ఆయన మోకాళ్ల యాత్ర చేసినా ప్రజలు విశ్వసించరని వ్యాఖ్యానించారు. పదేళ్లు సమయం ఇచ్చినా మూసీని ప్రక్షాళన చేయని బతుకు ఎందుకని ధ్వజమెత్తారు.

# యాదగిరిగుట్టకు సంబంధించి రేవంత్ ప్రభుత్వం కీలక నిర్ణయాలు

యాదాద్రిపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. యాదాద్రి పేరును తిరిగి యాదగిరిగుట్టగా మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డును ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు కూడా అధికారులకు తెలిపారు. టెంపుల్ బోర్డు ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. టీటీడీ తరహాలో ఈ బోర్డు ఉండేలా చూడాలన్నారు. గోశాలలో గోసంరక్షణకు ప్రత్యేక పాలసీని తీసుకు రావాలని అధికారులను ఆదేశించారు. గోసంరక్షణకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలన్నారు. కొండపై భక్తులు ఇబ్బందులు లేకుండా నిద్రపోయేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విమాన గోపురానికి బంగారు తాపడం పనులు వేగవంతం చేయాలన్నారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి భూసేకరణ చేయాలన్నారు. ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. మూసీ పునరుద్ధరణ పాదయాత్ర కోసం ముఖ్యమంత్రి ఉమ్మడి నల్గొండ జిల్లాకు వచ్చారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో యాదగిరిగుట్టకు చేరుకున్న సీఎం... లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. ఆ తర్వాత వైటీడీఏ అధికారులతో సమావేశమయ్యారు. ఆలయ అభివృద్ధితో పాటు పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ హాజరయ్యారు. ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్యేలు కూడా హాజరయ్యారు. యాదాద్రి అభివృద్ధి, ప్రస్తుతం జరుగుతున్న పనులపై సీఎం... అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## శివాజీ పుట్టిన గడ్డ మీది నుంచి చెబుతున్నా... ఆర్టికల్ 370ని పునరుద్ధరించే ప్రసక్తి లేదు: అమిత్ షా

మొదటి పేజి తరువాయి



ఆర్టికల్ 370 అంశంపై జమ్ము కశ్మీర్ అసెంబ్లీలో ఈరోజు అధికార ఎన్సీ, ప్రతిపక్ష బీజేపీ మధ్య తోపులాట జరిగింది. ఆర్టికల్ 370ని పునరుద్ధరించాలంటూ నేషనల్ కాన్ఫరెన్స్ ప్రభుత్వం గందరగోళం మధ్యే అసెంబ్లీలో ఆమోదించింది. ఈ నేపథ్యంలో అమిత్ షా స్పందించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఉన్న అమిత్ షా మాట్లాడుతూ... నేను శివాజీ పుట్టిన మహారాష్ట్ర గడ్డమీది నుంచి చెబుతున్నాను... నాలుగు తరాలు వచ్చినా ఆర్టికల్ 370ని తిరిగి తీసుకువచ్చే ప్రసక్తి లేదన్నారు. కశ్మీర్ ఇండియాలో భాగం కాదు అనేలా ఆర్టికల్ 370 ఉందని మండిపడ్డారు.ఆర్టికల్ 370 రద్దు తమ ప్రభుత్వ ఘనవిజయం అని వ్యాఖ్యానించారు. ఆర్టికల్ 370 రద్దు జమ్ము కశ్మీర్ అభివృద్ధికి దోహదపడిందన్నారు. అలాగే ఇతర రాష్ట్రాలతో సంబంధాలు మెరుగుపడటానికి దారి తీసిందన్నారు. ఆర్టికల్ 370 రద్దుతో జమ్ము కశ్మీర్‌లో శాంతి నెలకొందన్నారు. వేర్పాటువాద పార్టీలతో కాంగ్రెస్ పార్టీ జత కట్టడంపై ఆయన నిప్పులు చెరిగారు.

## మూసీ పునరుజ్జీవ సంకల్ప యాత్ర.. భారీ ప్లాన్ చేసిన సీఎం రేవంత్

మొదటి పేజి తరువాయి

స్థానిక రైతుల సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి అడిగి తెలుసుకోనున్నారు. భీమలింగం నుంచి తిరిగి ధర్మారెడ్డిపల్లి కెనాల్ కట్ట వెంబడి ఈ పాదయాత్ర సాగనుంది. నాగిరెడ్డిపల్లిలో సాయంత్రం ముఖ్యమంత్రి బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. వలిగొండ మండలం సంగెం భీమలింగం కత్వాలో భీమలింగానికి అభిషేకం చేసి సీఎం ప్రత్యేక పూజలు చేశారు. బోట్‌లోకి దిగి మూసీ కాలుష్య జలాలను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు.

అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు... :- మూసీ పునరుజ్జీవం యాత్రతో మూసీ పరివాహక ప్రజల వద్దకు సీఎం వెళ్లనున్నారు. తన జన్మదినం నవంబర్ 8 నుంచి క్షేత్ర స్థాయి పర్యటనలకు సీఎం రేవంత్ శ్రీకారం చుట్టారు. అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలతో వరుసగా జిల్లా పర్యటనలు చేయనున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి ముఖ్యమంత్రి పర్యటన మొదలైంది. ఈరోజు కుటుంబ సమేతంగా యాదాద్రి శ్రీ లక్ష్మీనారసింహుడిని దర్శించుకుని సీఎం రేవంత్ ప్రత్యేక పూజలు చేశారు.

పైప్ లైన్ ప్రాజెక్ట్ పనులకు శంకుస్థాపన :- అనంతరం వైటీడీఏ , జిల్లా అధికారులతో ఆలయ అభివృద్ధి పనులపై రేవంత్ సమీక్ష నిర్వహించారు. ఆ తర్వాత భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని బొల్లేపల్లి, సంగెం, భీమలింగం వంతెన వరకు సీఎం రేవంత్ మూసీ పునరుజ్జీవన ప్రజా చైతన్య పాదయాత్రను ప్రారంభించారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ ఆధ్వర్యంలో ఈ పాదయాత్ర సాగనుంది. మల్లన్న సాగర్ నుంచి యాదాద్రి జిల్లాకు మంచినీటి సరఫరా కోసం నిర్మించనున్న పైప్ లైన్ ప్రాజెక్ట్ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన ఏర్పాట్లను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పర్యవేక్షిస్తున్నారు.

బీఆర్ఎస్ నేతలకు సీఎం రేవంత్ సవాల్.. :- కాగా.. ఇటీవల మూసీకి సంబంధించి బీఆర్ఎస్ నేతలకు సీఎం రేవంత్ సవాల్ విసిరిన విషయం తెలిసిందే. అధికారంలో ఉన్నప్పుడే బీఆర్ఎస్ నేతలు మూసీ పునరుజ్జీవనం కోసం ప్రయత్నాలు చేయడం, మూసీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు కూడా ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేకంగా ప్రాజెక్టు కోసం డిజైన్ కూడా చేశారు. అయితే ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత మూసీ ప్రక్షాళనే తప్పు అన్నట్టుగా బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆందోళనను సీఎం రేవంత్ తప్పుబట్టారు. మూసీ సుందరీకరణపై సూచనలు ఇవ్వాలని.. అంతేకానీ ఈ ప్రాజెక్టును అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. మూసీ మురికిలో ఉండేందుకు ప్రజలు ఎవరూ సుముఖంగా లేరని అన్నారు. అక్కడున్న వారికి న్యాయం చేసేందుకు సూచనలు ఇవ్వాలని.. అంతే కానీ ఆందోళనలు చేయడం తగదన్నారు. ప్రజలంతా మూసీ ప్రక్షాళనను కోరుకుంటున్నారని తెలిపారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే వాడపల్లి నుంచి తాను చేస్తున్న పాదయాత్రకు కలిసి రావాలని.. నల్గొండ జిల్లా ప్రజలు మూసీ ప్రక్షాళనను కోరుకుంటున్నారా లేదా అని వారినే అడిగి తెలుసుకుందామని సవాల్ విసిరారు. అనట్లుగానే ఈనెల 8 నుంచి మూసీ పునరుజ్జీవన ప్రజా చైతన్య పాదయాత్రను చేసేందుకు సీఎం రేవంత్ సిద్ధమయ్యారు. ముందస్తు అరెస్టులు.. :- అనంతరం హైదరాబాద్‌కు సీఎం రేవంత్ తిరుగు ప్రయాణం అవుతారు. అయితే మూసీ పునరుజ్జీవ సంకల్ప యాత్ర నేపథ్యంలో పోలీసులు ముందస్తు అరెస్టులు చేపట్టారు. వలిగొండ మండలంలో పలువురు ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీశ్రేణులు సీఎం రేవంత్‌రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. సోషల్ మీడియా వేదికగానూ పలువురు ప్రముఖులు అభినందనల జల్లు కురిపిస్తున్నారు.ద

## పర్యాటక రంగంలో మరో అద్భుతం.. విజయవాడ-శ్రీశైలం మధ్య సీ ప్లేన్?

మొదటి పేజి తరువాయి

శ్రీశైలం మధ్య 'సీ ప్లేన్' ప్రయోగానికి శ్రీకారం చుట్టబోతోంది. డీ హవిల్లాండ్ ఎయిర్‌క్రాఫ్ట్ సంస్థ రూపొందించిన 14 సీట్ల సీ ప్లేన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభిస్తారు. శ్రీశైలం జలాశయం %బాదీజ% టన్నెల్ పరిసర జలాల్లో సీ ప్లేన్ ల్యాండ్ కానుంది. సీ ప్లేన్ నుంచి సీఎం వచ్చిన తర్వాత రోప్ వే ద్వారా పైకి వచ్చి ఆలయానికి చేరుకుంటారు. శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను దర్శించుకున్న తర్వాత సీఎం సీప్లేన్లో విజయవాడ వెళ్తారు. విజయవాడ నుంచి శ్రీశైలం మధ్య సీ ప్లేన్ నడిపేందుకు అనుకూలతలపై ఈ ప్రయోగం నిర్వహిస్తున్నారు. ఇది సక్సెస్ అయితే రాబోయే రోజుల్లో రెగ్యులర్ సర్వీసు ప్రారంభిస్తారు. విశాఖ తీరం, నాగార్జునసాగర్, గోదావరి ప్రాంతాల్లోనూ సీ ప్లేన్ల ఏర్పాటుకు రెండోదశలో ప్రయోగాలు చేసే అవకాశాలున్నాయి. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని పర్యాటకంగా, సాంకేతికంగా అభివృద్ధి చేసేందుకు కార్యక్రమాలు రూపొందిస్తోంది. ఇటీవల జాతీయస్థాయి డ్రోన్ సమిట్ నిర్వహించగా ఇప్పుడు సీ ప్లేన్ ప్రయోగం చేస్తున్నారు. విజయవాడలోని దుర్గామల్లేశ్వర ఆలయం, శ్రీశైలంలోని భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి ఆలయం సందర్శనకు వెళ్లే భక్తులకు సౌలభ్యంగా ఉండేలా దీన్ని రూపొందిస్తున్నారు. సీ ప్లేన్స్ లాంచ్‌తో పర్యాటకంగా విజయవాడ మరింత అభివృద్ధి చెందుతుందని చెబుతున్నారు స్థానికులు. పౌర విమానయాన మంత్రిత్వశాఖ, రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ, రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ సంయుక్తంగా సీ ప్లేన్ ప్రయోగం చేస్తున్నాయి. ప్రయోగం విజయవంతమయ్యాక పూర్తి వివరాలు వెల్లడిస్తామని అధికారులు చెబుతున్నారు.

# నాటు సారా కాస్తే చట్టపరమైన చర్యలు

1500 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం






రేపల్లె /నవంబర్ 08(జనం రిపోర్టర్): నిజాంపట్నం మండలంలోని అదవల గ్రామ పరిసర ప్రాంతాలలో నాటు సారా కాస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు నగరం ఎక్సైజ్ సీఐ శ్రీ రాం ప్రసాద్ శుక్రవారం సిబ్బం ఎక్సదితో కలిసి నాలుగు ప్రాంతాలలో దాడులు నిర్వహిం చారు . నాటు సారా తయారీ కోసం దాచి ఉంచిన 1500 లీటర్ల బెల్లం ఊటను కనుగొని ధ్వంసం చేసినట్లు అయన చెప్పారు. సారా తయారీ కోసం ఏర్పాటు చేసిన రెండు సారాబట్టిలను కనుగొని ధ్వంసం చేశామన్నారు. నాటు సారా తాగడం అనేది ఆరోగ్యానికి హానికరం . అందుకని ప్రభుత్వం నిషేదించింది కావున నాటు సారాని తాయారు చేసే మరియు అమ్మే వ్యక్తుల పై నిరంతర నిఘా ఉంటుంది కనుక నాటు సారా తయారీ గురించి అమ్మకాల గురించి మీకు ఏమైనా కొత్త సమాచారం తెలిసిన యెడల 94409 02477 నెంబరు కు తెలియజేయగలరు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగాం ఉంచుతామని అయన తెలియజేశారు. అంతే కాకుండానిజాంపట్నం మండలంలోనల్లబెల్లంను నాటు సారా తయారీదారుడికి అమ్మేవారిపై కూడా ప్రత్యేక దృష్టి కేంద్రికరించామన్నారు . ఈ దాడులలోహెడ్ కానిస్టేబుల్ రాం ప్రసాద్ , కానిస్టేబుల్ కే. వెంకట రమణ, పి.శ్రీనివాసరెడ్డి ,కే.శ్రీనివాసరెడ్డి ,స్టేషన్ డ్రైవర్ పి.భాస్కర్ పాల్గొన్నారు.

# కుమ్మరి లక్ష్మి కుటుంబానికి 25 కేజీ ల బియ్యం అందచేసిన మాజీ సర్పంచ్



కన్నాయిగూడెం /నవంబర్ 08(జనం రిపోర్టర్): కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో గత వారం క్రితం గుండెపోటు తో మరణించిన కుమ్మరి లక్ష్మి కుటుంబం సభ్యులను పార్మరించి 25కేజీ ల బియ్యం ఇచ్చిన బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ దుర్గం సమ్మక్క అందచేశారు ఈ కార్యక్రమం లో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి సత్యం మహిళా మోర్చా అధ్యక్షురాలు పానుగంటి సంగీత బీజేవైఎం అధ్యక్షులు జనగాం ఆనంద్ బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మత్స్యకారులకు ముఖ్యమైన హెచ్చరిక

రేపల్లె /నవంబర్ 08(జనం రిపోర్టర్): నియోజకవర్గంలోని మత్స్యకారులకు బోటు ఓనర్లకు మరియు మత్స్యకారులు అందరికీ మత్స్యశాఖ అధికారులు తెలియజేయునది 02-12-2024 నుండి 13-12-2024 వరకు బాపట్ల వాయు సేన వారు హెలికాప్టర్ ద్వారా బాంబు ప్రయోగాలు చేయుచున్నారు. కావున మత్స్యకారులందరూ అప్రమత్తంగా ఉండా లాన్నారు మత్స్యకారులు ఎవరు సముద్రంలోకి వేటకు యెట్టి పరిస్థితులలోనూ ఆ రోజులలో వెళ్ళరాదు అని తెలియజేశారు సూచనలు అతిక్రమించి వేటకు వెళ్లిన యెడల తగు చర్యలు తీసుకొనబడును.

# వసతి గృహాల్లో డైట్ ,కాస్మొటిక్స్ చార్జీలు పెంపు పట్ల ఎన్ ఎస్ యు ఐ ఆధ్వరంలో సంబరాలు

ఆత్మకూరు వనపర్తి జిల్లా /నవంబర్ 08(జనం రిపోర్టర్): వివిధ శాఖల ఆధ్వర్యంలోని హాస్టళ్లు, గురుకులాలు, ఇతర విద్యా సంస్థల్లోని విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతి నెలా చెల్లించే డైట్ మరియు కాస్మోటిస్ చార్జీలు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా మక్తల్ ఎన్ ఎస్ యు ఐ శాఖ ఆధ్వరంలో ఆత్మకూరు పట్టణంలో వసతి గృహాలలో శుక్రవారం సంబరాలు నిర్వహించారు. విద్యార్థుల తరుపున ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి మొదట జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ముఖ్యమంత్రి స్థానిక శాసన సభ్యులు - వాకిటి శ్రీహరికి ధన్యవాదాలు తెలుపుతూ స్వీట్స్ పంచి సంబురాలు చేయడం జరిగింది .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మక్తల్ అసెంబ్లీ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు అఫ్రోజ్ ఆత్మకూరు మండల అధ్యక్షుడు జుబైర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డైట్ కాస్మొటిక్స్ చార్జీల పెంపు తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం ఎక్తం చేసారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులూ ఆత్మకూరు మాజీ మండల అధ్యక్షులు రహ్మతుల్లా గారు,యూత్




కాంగ్రెస్ మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు తులసి ఆత్మకూరు టౌన్ ప్రెసిడెంట్ నల్గొండ శ్రీను గారు,ఖాజా ,మధు,సీనియర్ కాంగ్రెస్ నాయకులూ పాల్గున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన చార్జీల వివరాలు

డైట్ చార్జీలు బాలబాలికలకు 3 నుంచి 7వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు రూ.950 నుంచి రూ.1330కు పెంపు.8 నుంచి 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు రూ 1100 నుంచి రూ,1540కు పెంపు, ఇంటర్ నుంచి పీజీ వరకు విద్యార్థినీ విద్యార్థులకు రూ.1500 నుంచి రూ.2100కు పెంపు కాస్మొటిక్ చార్జీలు: బాలికలకు, 3 నుంచి 7వ తరగతి విద్యార్థినులకు రూ.55 నుంచి రూ.175కు పెంపు. 8 నుంచి 10వ తరగతి విద్యార్థినులకు రూ.75 నుంచి రూ.275కు పెంపు. బాలురకు. 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు రూ.62 నుంచి 150కు పెంపు . 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు రూ.62 నుంచి రూ.200కు పెంచినట్లు ఎన్ఎస్ శివయ్య నాయకులు తెలిపారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని స్వయంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్...



రామగుండం /నవంబర్ 08(జనం రిపోర్టర్): ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు , రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు లతో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్.ఈ



సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎక్కడో మహబూబ్ నగర్ జిల్లాలోని కొండ రెడ్డి అనే మారు మూల గ్రామంలో జన్మించి నేటికి 55 సంవత్సరాలు పూర్తి చేసి, 56 వ సంవత్సరం లోకి ప్రయాణిస్తున్న సోదరుడు రేవంత్ రెడ్డి అనేక పోరాటాలు చేస్తూ, స్వతంత్ర అభ్యర్థిగా మొదట తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించి 18 సంవత్సరాల లోనే రాష్ట్ర ముఖ్యమంత్రి గా ఎదిగిన మహా నాయకుడు రేవంత్ రెడ్డి ఇలాంటి గొప్ప నాయకులు ఆయురారోగ్యాలతో ,జీవిస్తూ ప్రజల ఆశిశు లు పొందుతూ నిరంతరం ప్రజా పాలన చేసే విధంగా ఆ భగవంతుని దివ్య ఆశీస్సులు పొందాలని కోరడం జరిగింది. ఈ వేడుకల్లో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు , రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## హసన్ పర్తి మండల విలేకరులకు

# ఇంటి స్థలాలు మంజూరు చేయాలి

రాష్ట్ర నాయకులు పుట్ట రవి మాదిగ



హసన్ పర్తి /నవంబర్ 08(జనం రిపోర్టర్): ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, ఎంఎస్ పి రాష్ట్ర నాయకులు పుట్ట రవి మాదిగ హాజరై ఆయన మాట్లాడుతూ మాదిగ జర్నలిస్టుల ఫోరం ఎం. జె.ఎఫ్ హసన్ పర్తి మండల అధ్యక్షునిగా సందెల రాజు మాదిగను నియమించడం జరిగింది కానీ వీరికి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి ఆదరణ లేనందున ఈ రాష్ట్ర ప్రభుత్వం అట్టి ఎం.జె.ఎఫ్ మండల కమిటీకి ప్రభుత్వ స్థలంలో ఇండ్ల స్థలాలు ఏర్పాటు చేసి ఇప్పుడు రాబోవు ఇందిరమ్మ పథకం వర్తింప చేసే విధముగా స్థానిక ఎమ్మార్వో తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అందులో భాగంగానే హసన్ పర్తి తాసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, పాల్గొన్నవారు ఎం జె ఎఫ్ హసన్ పర్తి మండల గౌరవ అధ్యక్షులు రాజారపు బిక్షపతి మాదిగ ,మాదిగ జర్నలిస్టుల ఫోరం. ఎం జె ఎఫ్ హసన్ పర్తి మండల అధ్యక్షులు సందెల రాజు మాదిగ, ఎం జె ఎఫ్ మండల ఉపాధ్యక్షులు రేణు కుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ, ఎం జె ఎఫ్ హసన్ పర్తి మండల అధికార ప్రతినిధి పోగుల రాజు కుమార్ మాదిగ, ఎం జె ఎఫ్ హసన్ పర్తి మండల ప్రచార కార్యదర్శి ఎర్ర కుమార్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు

# పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప

సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు రాములు




హసన్ పర్తి మండలం /నవంబర్ 08(జనం రిపోర్టర్): హసన్ పర్తి మండల పరిధిలోని చింతగట్టు గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖమహాసభ ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి జిల్లా కమిటీ సభ్యుడు గుమ్మడి రాజుల రాములు, పాల్గొని మాట్లాడారు పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప



అని ఆయన అన్నారు సిపిఎం పార్టీ గ్రామ ప్రజలకు అండగా ఉంటదని ఆయన అన్నారు గ్రామంలోని స్థానిక సమస్యల పైన పోరాడి సాధించుకున్న సిసి రోడ్డు స్మశానవాటిక సాధించుకోవడం జరిగింది అని ఆయన అన్నారు అనంతరం సిపిఎం పార్టీ గ్రామ శాఖ మహాసభలో ఏకగ్రీవంగా శాఖ కార్యదర్శిగా పుల్ల అశోకును ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పుల్ల అశోక్, వేలు సుమన్, వేలు రజిత, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# నాగరాజుకు ధైర్యం చెప్పిన బిఆర్ఎస్ నాయకులు




హసన్ పర్తి మండలం /నవంబర్ 08(జనం రిపోర్టర్): వరంగల్ నగర పరిధిలోని 65 డివిజన్ చింతగట్టు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నదునూరి నాగరాజు చెల్లెలు అనారోగ్యంతో హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ లో చికిత్స జరుగుతున్న సందర్భంలో హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ కి వెళ్లిన హసన్ పర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండి రజని కుమార్, పిఎస్ డైరెక్టర్ చుంచు విజేందర్, 65 డివిజన్ దేవన్నపేట గ్రామ బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ రవి, దేవన్నపేట గ్రామ పార్టీ అధ్యక్షుడు మేకల సుధన్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సంపత్ లు కలిసి నాగ రాజు కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది

# కొత్త పెన్షన్ల మంజూరులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



ఆత్మకూర్ వనపర్తి జిల్లా /నవంబర్ 08(జనం రిపోర్టర్): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ ఆరోపించారు. శుక్రవారం ఆత్మకూర్ పట్టణంలోని పదో వార్డులో ఏఐవైఎఫ్ నాయకులతో కలిసి పలువురు వృద్ధులను పరామర్శించారు. పదో వార్డులోని మహబూబ్ పాషా పక్షవాతం తో బాధపడుతుండగా ఆయనను పరామర్శించారు. పెన్షన్ కో అర్హత ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనకు పెన్షన్ మంజూరు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కొత్త పెన్షన్లు మంజూరు అయితే ఇలాంటి వ్యక్తులకు పెన్షన్లు వస్తాయని అన్నారు. ప్రభుత్వం పాత పెన్షన్లను ప్రతినెల క్రమం తప్పకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని ఏ ఐ వై ఎఫ్ ఆధ్వర్యంలో త్వరలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శేఖర్ యూనిస్ సమీర్ పాల్గొన్నారు.

# వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి /నవంబర్ 08(జనం రిపోర్టర్): తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు ఏనుముల.రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ.సుధాకర్ రెడ్డిఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు



నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వికారాబాద్ రైల్వే స్టేషన్ వద్ద అంబేద్కర్ కూడలిలో కేక్ కట్ చేసి అనంతరం ప్రజలకు అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు, పార్టీకి సంబంధించిన వివిధ విభాగాల అధ్యక్షులు మరియు కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులందరూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మీడియా ద్వారా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## హఫీజ్ పేట్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో

# సీ ఎం జన్మదిన వేడుకలు...



శేర్లింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 08, (జనం రిపోర్టర్): తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం హఫీజ్ పేట్ డివిజన్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పిసిసి ప్రతినిధి సత్యం రావు ఆదేశాల మేరకు జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి జరపడం జరిగింది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి జంగ భరత్ గాంధీ రెడ్డి మరియు రాష్ట్ర మైనార్టీ వైస్ చైర్మన్ జమీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ఉచిత బస్సు, ఉచిత కరంట్ , 500 లకే గ్యాస్ సిలిండర్, ఉద్యోగాల కల్పన, ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల, 2 లక్షల రుణ మాఫీ వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ మూసీ పరివాహక ప్రాంత అభివృద్ధి కి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టడం జరిగింది. నియోజకవర్గంలోని పేద ప్రజలకు , అర్హులకు ప్రభుత్వ పథకాలు అందచేయడంలో తప్పకుండా ముందుటామని తెలియచేయడం జరిగింది. భగవంతుడు ముఖ్యమంత్రి కి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, రాష్ట్ర ప్రజల ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు . కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ వైస్ చైర్మన్ జమీర్ , మియాపూర్ కంటెస్టెడ్ కార్పొరేటర్, ఏ బ్లాక్ ప్రెసిడెంట్ ఇలియాజ్ షరీఫ్ , రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి జంగ భరత్ గాంధీ రెడ్డి , ప్రధాన కార్యదర్శి అనిల్ రావు , నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షులు జమీల్ , గచ్చిబౌలి డివిజన్ మైనార్టీ అధ్యక్షులు మునవర్ , సీనియర్ నాయకులు బిక్షపతి , సత్తార్ , మనోహర్ , శ్రీశైలం, లక్ష్మణ్ , శ్రీనివాస్ యాదవ్ , గోపాల్ రెడ్డి , మన్నే శ్రీనివాస్ , రాజు యాదవ్ , వెంకటేష్ గౌడ్ , ముద్ర శ్రీనివాస్ , రమేష్ గౌడ్ , జనార్ధన్ , రహీం , అనిల్ , మహిళా కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి , శాంత , లక్ష్మి సోమరాజు, జయ , రాజమణి కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెన్న మల్లేశ్వర స్వామి దేవాలయంలో కార్తీకమాస ప్రత్యేక పూజలు



రేపల్లె /నవంబర్ 08(జనం రిపోర్టర్): రేపల్లె మండలంలోని మైనేని వారి పాలెం గ్రామానికి తూర్పున ఉన్న కృష్ణానది పాయ ఒడ్డున పురాతన శివాలయం శ్రీ చెన్నంలేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించు దుకుని స్వామివారికి ప్రతిరోజు అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.శుక్రవారం లక్ష్మీ అమ్మవారి లక్ష కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు పోటుమెరక శ్రీమహావిష్ణువు భజన భక్త సమాజం వారు భజన సంకీర్తన లలితా సహస్రనామ పారాయణ నిర్వహించారు ఈ కార్యక్రమాలను కొడాలి విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు రేపల్లె చెంచయ్య బొల్లిముంత సుందరరామరెడ్డి తదితరులు పాల్గొన్నారు ...

# నేడు సిపిఎం రేపల్లె పట్టణ రెండో మహాసభలు

రేపల్లె /నవంబర్ 08(జనం రిపోర్టర్): నిత్యం రేపల్లె పట్టణంలో అనేక ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించే సిపిఎం రేపల్లెపట్టణ 2వ మహాసభలు రేపు,నవంబర్-9,శనివారం ఉ10.00గంటలకు, రేపల్లెలో,మైనేని సీతారా దుమయ్య కళ్యాణ మండపంలో జరుగుతుంది.మహాసభలో భాగంగా ప్రారంభ సభకి... ముఖ్యఅతిథులుగా డి.రమాదేవిగారు(రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు),సిహెచ్. గంగయ్య(జిల్లా కార్యదర్శి)టి.కృష్ణమోహన్(జిల్లా కమిటీ సభ్యులు)హాజరుకానున్నారు.కావున ప్రారంభ సభకు సమయానికి రేపల్లె ప్రాంతంలో పట్టణ ప్రముఖులు ప్రజాస్వామ్యవాదులు సిపిఎం కార్యకర్తలు అభిమానులు హాజరుకావాలని సిపిఎంత రేపల్లె పట్టణకార్యదర్శి సిహెచ్.మణిలాల్ తెలిపారు

# ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు



కోట్ పల్లి జనం రిపోర్టర్ (నవంబర్ 08): కోట్ పల్లి మండల కేంద్రంలో మండలం పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్ మాట్లాడుతూ.. ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలో ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నారని అన్నారు. కుల ఘణన అనంతరం మిగతా పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్. మాజీ ఉపసర్పంచ్ జంగం సంగయ్య. మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి. సమ్మయ్య. నాయకులు దినేష్ కుమార్. మనాన్ అన్సారి. రాము నాయక్. నరసింహారెడ్డి. లింగయ్య. ఎల్లయ్య. నర్సింలు. మల్లేశం. రమేష్. సతీష్ తదితరులు ఉన్నారు.

## రేపల్లె పట్టణం, రూరల్ మండలంలో

# నేడు విద్యుత్కు అంతరాయం

రేపల్లె నవంబర్ 8 జనం రిపోర్టర్: నేడు రేపల్లె పట్టణం మరియు రూరల్ మండలంలో విద్యుత్కు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ అధికారులు తెలియజేశారు. శుక్రవారం వారు మాట్లాడుతూ రేపల్లె సబ్ స్టేషన్ గంగడ పాలెం సబ్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందన్నారు మరమ్మత్తుల దృశ్య ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్కు అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని వారు కోరారు

# అమరచింతలో ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు



అమరచింత వనపర్తి జిల్లా నవంబర్ 8 జనం రిపోర్టర్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం వనపర్తి జిల్లా అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని స్థానిక రాజీవ్ గాంధీ చౌరస్తాలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల సందర్భంగా కేకులు కట్ చేసి ముఖ్యమంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ నాయకులు ప్రకాశం శ్యాం కుమార్ ఏకే వెంకటేశ్వర్ రెడ్డి యోబు పెద్ద బుచ్చిరెడ్డి తౌఫిక్ దేవరాజు పెద్ద బాలరాజు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్ ఎమ్మెల్యేకు మంత్రి పదవి రావాలని

# కాంగ్రెస్ వీరాభిమాని పాదయాత్ర



అమరచింత వనపర్తి జిల్లా /నవంబర్ 08(జనం రిపోర్టర్): మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరికి మంత్రి వర్గంలో చోటు దక్కాలని మక్తల్ మండలం గడ్డంపల్లి గ్రామం నుండి కాంగ్రెస్ వీరాభిమాని శివ శుక్రవారం గడ్డంపల్లి నుండి కురుమూర్తి స్వామి గుట్ట వరకు దాదాపు 40 కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ ఎంతో అనుభవముల నాయకుడు మొత్తం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి దక్కాలని మంత్రి పదవి వస్తే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని పాదయాత్ర చేపట్టినట్టు తెలిపారు.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక



# సూక్ష్మ సమస్యను గుర్తించిన చిన్నపిల్లల వైద్య నిపునుడు డాక్టర్ టీ ఆనంద్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి/ నవంబర్ 8 (జనం రిపోర్టర్): ఓ పాపకు కడుపులో నొప్పి రావడంతో వైద్యులకు చూపించగా సాధారణంగా వచ్చే కడుపు నొప్పులు అని చెప్పి మందులు ఇచ్చారు 10 రోజులైనా తగ్గకపోవడంతో హైదరాబాదులో డాక్టర్లకు చూయించగా స్కానింగ్లో నార్మల్గానే ఉంది అయినా నొప్పి తగ్గకపోవడంతో వైద్యుల సూచనల మేరకు కిడ్నీ కేయూబి అప్డేమింగ్, సిటీ స్కాన్ అబ్డమింగ్, ఎమ్మారై స్కాన్ కూడా తీయడం జరిగింది అయినా ఎలాంటి ప్రాబ్లం కనబడలేదు ఓ చిన్న ఇన్ఫెక్షన్ మాత్రమే చూపిస్తుంది దానికి ఇంత నొప్పి ఉండదని డాక్టర్లు చెబుతున్నారు చివరికి వారికి తెలిసిన డాక్టర్ ఝాన్సీ రాణి గైనకాలజిస్ట్, సూయించగా ఇది చిన్న పిల్లల విషయం అనుభవజ్ఞులైన చిన్నపిల్లల డాక్టర్ కు చూపించండి అని తెలిపారు వెంటనే హైదరాబాదులో తెలిసిన డాక్టర్లు సంప్రదించాలనుకున్నారు చివరకు మన వికారాబాద్ ప్రాంతానికి చెందిన టీ ఆనంద్ చిన్నపిల్లల డాక్టర్ గుర్తుకొచ్చి మరుసటి రోజు ఉదయం ఆయనకు చూపించారు వెంటనే కిడ్నీ కే యూ బి అబ్డమింగ్ స్కానింగ్ రాశారు నార్మల్ వచ్చింది తర్వాత ఎమ్మారై స్కానింగ్ రాశారు సాయంత్రం వరకు నార్మల్ రిపోర్ట్ వచ్చింది రాత్రి 7:30 కు సుదీర్ఘంగా ఆలోచన చేసి ఒక బ్లడ్ టెస్ట్ రాశారు రాత్రి ఎనిమిదిన్నరకు గంటలకు రిపోర్టు వచ్చింది అందులో అసలు సమస్య గుర్తించాడు వెంటనే ఆపరేషన్ చేసే డాక్టర్ సలహా కోసం పంపించారు ఆ డాక్టర్ కూడా ఇంజక్షన్లు ఇస్తే సరిపోతుంది అని చెప్పారు వెంటనే ఇంజక్షన్లు ఇవ్వడం ప్రారంభించారు నెల రోజుల తర్వాత సమస్య గుర్తించి వైద్యం అందిస్తున్న డాక్టర్ టి ఆనంద్ చిన్నపిల్లల వైద్య నిపుణుడు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి...!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 8 (జనం రిపోర్టర్): తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి హైదరాబాదులోనిలోని క్యాంపు కార్యాలయం లో సీఎం జన్మదినాన్ని పురస్కరించుకొని శాలువా కప్పి, బొకేతో రేవంత్ రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మహేందర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు అనంతరం షాబాద్ లోని పి ఆర్ ఆర్ స్టేడియంలో కీర్తిశేషులు పట్నం రాజేందర్ రెడ్డి జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు పట్టోల్ల కార్తీక్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు పట్నం అవినాష్ రెడ్డి, మహేందర్ రెడ్డి,సహకార సంఘం చైర్మన్ చల్లా శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు నర్సింగ్ రావు తదితరులు . జర్నలిస్ట్ మురళీ

## చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

# క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు





ఎటపాక /నవంబర్ 08(జనం రిపోర్టర్): లూరి సీతారామరాజు జిల్లా,చింతూరు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల జంతు శాస్త్ర విభాగం,జాతీయ సేవా పథకం ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం "క్యాన్సర్ వ్యాధి పై అవగాహన సదస్సు' 'నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. రత్న మాణిక్యం తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ..ప్రస్తుత కాలంలో క్యాన్సర్ వ్యాధి గురించి సరైన అవగాహన లేకపోవడం వల్ల భారతదేశంలోని స్త్రీ,పురుషులలో ఊపిరితిత్తుల క్యాన్సర్, వక్షోజ క్యాన్సర్,గర్భాశయ క్యాన్సర్ ఎక్కువగా వ్యాపిస్తుందని,తగిన అవగాహన పెంపొందించుకోవడం వల్ల క్యాన్సర్ వ్యాధి వ్యాప్తిని తగ్గించుకోగలమని, ముఖ్యంగా డ్రగ్స్,మత్తుపదార్థాలు,మద్యపానానికి దూరంగా ఉండటం వల్ల క్యాన్సర్ వ్యాధినిని నివారించవచ్చునన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ముల్లిశేఖర్ మాట్లాడుతూ.. క్యాన్సర్ వ్యాధి గురించి విద్యార్థుల్లో అవగాహన ఎక్కువగా ఉండాలని తద్వారా తమను,తమ కుటుంబాలను క్యాన్సర్ భారి నుండి రక్షించుకోవచునన్నారు . ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ మరియు జంతు శాస్త్ర విభాగాధిపతి జి.సాయికుమార్ మాట్లాడుతూ..క్యాన్సర్ వ్యాధిలో రెండు రకాల వ్యాధులు ఉంటాయని, అవి కణితి రూపంలో, రక్తంలో మలినమై శరీరమంతా వ్యాపించి దద్దుర్ల రావడం,తల వెంట్రుకలు ఊడిపోవడం వంటి లక్షణాలు ఉంటాయని,ఈ వ్యాధి సోకిన వారికి నాలుగవ దశలో ప్రాణహాని కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జి. వెంకట్రావు,ఆర్.సిహెచ్ నాగేశ్వరరావు,డా.వై. పద్మ,ఎస్.అప్పనమ్మ, జి.హారతి,కె. శైలజ,కె. శ్రీలక్ష్మి,కె. శ్రీదేవి, ఆర్. మౌనిక,పి.అలివేలు,ఎన్. రమేష్ ,బి.శ్రీనివాసరావు, సుభద్ర,ఎస్.మూర్తి, వి.శీనయ్య తదితర అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి ఉండాలి





## విద్యార్థిని, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

## నేరాలు, సైబర్ నేరాలపై అవగాహన కలిపించిన ఎస్ఐ

(హనుమంతునిపాడు నవంబర్ 8 జనం రిపోర్టర్ ): ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న పలురకాల మోసా లపై విద్యార్థి దశనుండే అవగాహన కలిగిఉండాలని ఎస్ఐ కే. మాధవరావు అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు నేరాలు, సైబర్ నేరాలపై అవగాహనకలిపించారు.ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్లు వచ్చిన తరువాత సైబర్ నేరగాళ్ళు రోజు రోజుకు పెరుగుతున్నారని వారితో అప్రమతంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు పాఠశాలల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## కోటి దీపోత్సవంను విజయవంతం

# చేసిన భక్తులందరికి ధన్యవాదములు



కుత్బుల్లాపూర్, 8 నవంబర్( జనంరిపోర్టర్ ప్రతినిధి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారంలో పవిత్ర కార్తీకమాసంను పురస్కరించుకొని గాజులరామారం కైలాష్ హిల్స్ శ్రీ నకులేశ్వరి దేవి సిద్ధిపీఠం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కోటి దీపోత్సవం కార్యక్రమం ఈ నెల 2 నుండి 6 వ తేది వరకు వేద పండితుల మంత్రోచ్చారణలు, పీఠాదిపతులు ప్రవచనాలు, నిత్య హెూమాలు,సకలదేవ, దేవుతుల కల్యాణలు అంగరంగ వైభవంగా సాగాయి. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు నందుస్వామిమాట్లాడుతూ. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోనే గత ఐదు రోజులుగా ఎక్కడ కనివినీ ఎరుగని రీతిలో జరిగిన ఈ కోటి దీపోత్సవం కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో విచ్చేసిన భక్తులకు, అధిరత మహారత్తులకు ఆయన ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమాలో పాల్గొన్న భక్తులకు, దీపోత్సవానికి సహాయ సహకారాలు అందించినవారందరికి సకల దేవుళ్ళ ఆశీస్సులు ఎల్లప్పుడు భక్తులపై ఉండాలని ఆయన ఈ సందర్భంగా భగవంతుడిని వేడుకున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలేష్ శర్మ, శివారెడ్డి, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# అనుకున్న లక్ష్యాలను సాధించండిబీ ఎమ్మెల్యే నసీర్ అహ్మద్




పొన్నూరు /నవంబర్ 08(జనం రిపోర్టర్): విద్యార్థులందరూ అనుకున్న లక్ష్యాలను సాధించాలని గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యూత్ ఫెస్టివల్ కాంపిటీషన్స్ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ యువజనోత్సవాలను " ఇన్నోవేషన్ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ" అనే ఇతివృత్తంతో నిర్వహించారు. గుంటూరు జిల్లాలోని వివిధ కాలేజీల నుంచి పెద్ద ఎత్తున హాజరైన విద్యార్థులకు పోటీల్లో భాగంగా స్టోరీ రైటింగ్, చిత్రలేఖనం, డెక్లమేషన్, పొయిట్రీ, గ్రూప్ ఫోక్ డాన్స్, గ్రూప్ ఫోక్ సాంగ్, సోలో ఫోక్ డాన్స్, సోలో ఫోక్ సాంగ్, ప్రాజెక్ట్ ఎక్స్పోలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి యువజనోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశానికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన స్వామి వివేకానందను స్మరించుకుంటూ ఈ యువజనోత్సవాలను



నిర్వహించడం చాలా సంతోషమన్నారు. విద్యార్థులందరూ ఆట పాటల్లో పాల్గొంటూ ఫిజికల్, మెంటల్ ఫిట్నెస్ను పెంపొందించుకోవాలన్నారు. ఇటువంటి కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొనడం ద్వారా బృందస్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ స్కిల్స్ పెరుగుతాయన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థులను ఎంటర్ప్రెన్యూర్షిప్లుగా ప్రోత్సహించడానికి కావలసిన ఇంటర్న్షిప్లు కూడా అందిస్తుందని తెలియజేసారు.

ఫిట్నెస్ కోసం పాలసీ రావాలి : విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య.

విద్యార్థుల ఫిట్నెస్ కోసం ప్రభుత్వాలు ప్రత్యేకమైన పాలసీ తీసుకురావాలని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులందరూ ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. విద్యార్థులందరకీ చిన్న వయసు నుంచే ఫిజికల్ ఫిట్నెస్కు ప్రాధాన్యతనిచ్చి స్పోర్ట్స్, ఎన్సీసీ, ఎన్ఎస్–ఎస్ వంటి కార్యక్రమాల్లో పాల్గొనేలా చూడాలన్నారు. తమ యూనివర్సిటీలోని విద్యార్థులకు ఫిజికల్ ఫిట్నెస్కు, ఆరోగ్యానికి సంబంధించి క్రెడిట్స్ అందిస్తున్నామని తెలియజేసారు. యువజనోత్సవాల్లో పాల్గొనడానికి వచ్చిన విద్యార్థులందరూ ఆటలను స్పోర్టివ్గా ఆడాలని పిలుపునిచ్చారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఆయా పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేయడంతో పాటు రాష్ట్రస్థాయి యువజనోత్సవాలకు ఎంపికైనట్లు తెలియజేసారు. కార్యక్రమంలో ప్రముఖ సైకాలజిస్ట్ ప్రత్యూష సుబ్బారావు, స్టెప్ సీఈవో టీ.విజయలక్ష్మి, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పీసీ పల్లి మండలాన్ని వెలుగొండ ప్రాజెక్టులో చేర్చాలి



(కనిగిరి నవంబర్ 8 జనం రిపోర్టర్ ): పీసీపల్లి మండలాన్ని వెలుగొండ ప్రాజెక్టు పరిధిలో చేర్చాలని పిసిపల్లి మండల సమగ్ర అభివృద్ధి వేదిక కమిటీ ఆధ్వర్యంలో ,శుక్రవారం స్థానిక శాసనసభ్యులు పీసీ పల్లికి వచ్చిన సందర్భంగా వినతిపత్రం అందజేశారు. మండల జనరల్ బాడీ సమావేశంలో మండలాన్ని వెలుగొండ ప్రాజెక్టు పరిధిలో చేర్చాలని ఏకగ్రీవంగా తీర్మానం చేయాలని, ఆయకట్టు పరిధిలో చేర్చి మండలంలోని చెరువులన్నింటికీ సాగర్ నీటి ని నింపాలని ,మండలంలోని తాగు నీటి అవసరాల కోసం సాగర్ నీటిని అన్ని గ్రామాలకు పైప్ లైన్ ద్వారా సరఫరా చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. వేమూరి రామయ్య ఏనుగుంట నాగేంద్రబాబు , కరణం గంగయ్య, వెంగళయపల్లి సర్పంచ్ కరణం తిరుపతిరావు,మాచర్ల మహేష్ ములక నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# తెలంగాణ రాష్ట్రఎస్సీ కార్పొరేషన్ చైర్మన్. ప్రీతం.. ను కలిసిన మాజీ డివిఎంసి దళిత రత్న అవార్డు గ్రహీత బి.శివరాజ్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 8 (జనం రిపోర్టర్): తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం శుక్రవారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిజన్మదిన శుభ సందర్భంగా తాండూర్



నియోజకవర్గంలోని జరిగే జన్మదిన కార్యక్రమానికి వెళుతున్నశుభ సందర్భంగా వికారాబాద్ లోని దళితరత్న అవార్డు గ్రహీత బి శివరాజ్, వికారాబాద్ జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఏఈఓ వెంకటరమణ సిబ్బంది రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతంను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొక్కెలతో శుభాకాంక్షలు తెలిపారు.

# రైతులకు మినుము విత్తనాలు పంపిణీ. ..




పొన్నూరు నవంబర్ 8. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు మండలంలో వెల్లలూరు రైతు సేవ కేంద్రంలో శుక్రవారం రాబోయే దాల్వా లో సాగు చేసుకునే మినుము విబిఎన్ 8 అనే రకాన్ని చిరు సంచుల పంపిణీ జరిగినది. ఈ కార్యక్రమంలో ఏడిఏ రామకోటేశ్వరి, ఏవో దేగల వెంకటరామయ్య, పోషణ మరియు ఆహార భద్రత పథకం సహాయకుడు శ్రీనివాస్, రైతు విభాగం ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు, తెదేపా మండల ప్రెసిడెంట్ బండ్లమూడి బాబురావు, ఉపాధ్యక్షుడు రామకృష్ణ పాల్గొని రైతులకు ఉచితంగా వినుములు పంపిణీ చేశారు. ఏ డి ఏ రామకోటిశ్వరి మాట్లాడుతూ రైతులు విరివిగా వాడుకునేటట్లు చేయాలని ఉద్దేశంతో ఉచిత చిరు సంచుల వినుము పంపిణీ కార్యక్రమం చేసినట్లు ఆమె తెలిపారు. ఈ రకం 2016 లో విడుదల చేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ మినుము పంటకాల పరిమితి 65 నుండి 75 రోజులు వరకు ఉంటుందని పల్లాకు తెగులుని సమర్థవంతంగా తట్టుకుంటుందని వాడుకలో ఉన్న పి యు 31 మినుము రకానికి విబి ఎన్ 8అనే ప్రత్యాన్మాయం గా గుర్తించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బందితోపాటు రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కు ఘన స్వాగతం



కోట్ /నవంబర్ 08(జనం రిపోర్టర్): వికారాబాద్ జిల్లా దారుర్ మండల కేంద్ర సమీపంలో ప్రతిసారి మాదిరిగానే జరిగే మెథటిస్ట్ జాతర ఈనెల 12 నుండి 17 వరకు జరగనుంది. ఈ జాతర వేడుకల ను తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం పర్యవేక్షించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కోటపల్లి రాజు ఆధ్వర్యంలో రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా బంటారం మాజీ జడ్పిటిసి సంతోష, కోటపల్లి సంకు వెంకయ్య సంకు బాలయ్య సంకు రత్నయ్య సంకో హరీష్ వెల్చల్ రాజశేఖర్ సిద్ది సాయి తేజ కలిసి సంకు విజయ్ కుమార్ (ఇంటర్నేషనల్ ఉమెన్స్ రైస్ కమిషన్ యూత్ ప్రెసిడెంట్ ) ప్రీతము ను శాలువాతో ఘనంగా సన్మానించారు.

# ట్రస్మా జిల్లా కార్యవర్గా ప్రమాణ స్వీకారం




నిజామాబాద్ జిల్లా /నవంబర్ 08(జనం రిపోర్టర్): తెలంగాణ రికగ్నైస్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) జిల్లా కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రైవేటు పాఠశాలల సమస్యలు పరిష్కరించడానికి అందరూ కలిసి ముందుకు సాగాలన్నారు. రాష్ట్ర శాఖ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. అలాగే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, బాపిరెడ్డి, యాదిరెడ్డి, రాంచందర్ రెడ్డి శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన వర్ని ఎస్ ఐ




నిజామాబాద్ జిల్లా /నవంబర్ 08(జనం రిపోర్టర్): ఇరువురి మధ్య తగాధ విషయంలో రైతు నుండి లంచం డిమాండ్ చేసిన ఎస్ఐ అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కాడు. కోటయ్య క్యాంప్ కు చెందిన నాగరాజు అనే రైతు నుండి వర్ని ఎస్ ఐ కృష్ణ కుమార్ 20వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. నిజామాబాద్ ఏసీబీ డిఎస్పి శేఖర్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ జిల్లా వర్ని పోలీస్ స్టేషన్లో కృష్ణకుమార్ గత కొంతకాలంగా సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. కోటయ్య క్యాంపుకు చెందిన నాగరాజుకు సంబంధించిన పొలంను ఇతరులు కబ్జా చేసుకుని అక్రమంగా వారి పేరిట రికార్డులు సృష్టించినట్లు బాధితుడు వర్ని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ కేసు సెటిల్మెంట్ కోసం వర్ని ఎస్ఐ కృష్ణకుమార్ 50వేల రూపాయలు డిమాండ్ చేసినట్లు బాధితుడు తెలిపారు.ఇందుకోసం మొదటి విడతగా 20 వేల రూపాయలు ఇచ్చేందుకు శుక్రవారం బాధితుడు పోలీస్ స్టేషన్ కు వచ్చాడు. అంతకుముందే ఇదే విషయంపై ఏసీబీ డిఎస్పి కి రైతు నాగరాజు ఫిర్యాదు చేశాడు. బాధితుని ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు అవినీతి చేపను పట్టుకునేందుకు పక్కా ప్రణాళికను రూపొందించారు. ఇందులో భాగంగానే శుక్రవారం వర్ని పోలీస్ స్టేషన్ సమీపంలో మకాం వేసిన ఏసీబీ అధికారులు రైతు నాగరాజు నుండి 20 వేల నగదు తీసుకుంటుండగా దాడి చేసి పట్టుకున్నారు. 20 వేల లంచం నగదు తో పాటు వర్ని ఎస్ఐ ని అదుపులోకి తీసుకొని హైదరాబాద్ కు తరలించారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నామని హైదరాబాద్ లోని ఏసీబీ కోర్టులో ఎస్పైని ప్రవేశపెడతామని ఏసీబీ అధికారులు వెల్లడించారు. వర్ని పోలీస్ స్టేషన్ ఎస్ఐ కృష్ణ కుమార్ అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కడం పోలీస్ శాఖలో కలకలం రేపింది.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా జన్మదిన వేడుకలు

## వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు



హసన్ పర్తి మండలం /నవంబర్ 08(జనం రిపోర్టర్): సుబేదారిలో ఎమ్మెల్యే నివాసం నందు, వర్ధన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువ నాయకులు తో కలిసి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతు.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మన తెలంగాణ రాష్ట్రాని,ఒక్క ఇంట్లో పెద్దకొడుకులా మన్నలను పొందుతు.మన రాష్ట్ర నీ అభివృద్ధి చేస్తున్నారని మాట్లాడడం జరిగింది,వారు ఇలాంటి మరి ఎన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, హసన్ పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, ఆత్మకూరు మార్కెట్ వైస్ చైర్మన్ తంగేళ్ల పెల్లి తిరుపతి, వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు యూత్ కార్యకర్తలు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు

## టి యు సి ఐ జిల్లా సదస్సును జయప్రదం చేయండి




నిజామాబాద్ జిల్లా **/నవంబర్ 08(జనం రిపోర్టర్):** ట్రేడ్ యూనియన్స్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 10న జరిగే సదస్సును జయప్రదం చేయాలని శ్రామిక భవన్, కోటగల్లి లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.ముత్తెన్న, ఎం.సుధాకర్ లు మాట్లాడుతూ లెనిన్ శత వర్ధంతి సందర్భంగా రష్యా విప్లవానికి జేజేలు తెలియజేస్తూ ట్రేడ్ యూనియన్స్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో ఈనెల 10వ తేదీన సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సుకు టి యు సి ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వి.కృష్ణ, కే.సూర్యం లు వస్తున్నారన్నారు. జిల్లాలోని కార్మికులు ఈ సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మహోత్తర రష్యా విప్లవం ప్రపంచ దేశాల స్థితిగతులనే మార్చేసిందని, ప్రపంచవ్యాప్తంగా మార్క్సిజం అభివృద్ధి చెందిందనన్నారు. రష్యా విప్లవంలో కార్మిక వర్గమే ప్రధాన పాత్ర పోషించిందని, ఆస్ఫూర్తితో నేటి ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఈ ప్రెస్ మీట్ లో టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వెంకన్న, జిల్లా నాయకులు బి.లింగం పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ అధికారులకు శిక్షణ



బాపట్ల **/నవంబర్ 08(జనం రిపోర్టర్):** బాపట్ల ,చీరాల వ్యవసాయ సబ్ డివిజన్ పరిధి లోని 8 మండలాలు సంబంధించిన మండల వ్యవసాయాధికారులు, గ్రామ రైతు సేవా కేంద్రం సిబ్బందికి అర్ కే వి వై రాఫ్టార్ 2024-25 వారి సౌజన్యంతో జిల్లా వ్యవసాయ శిక్షణ కేంద్రం బాపట్ల వారి అధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం జరిగింది. బాపట్ల రైస్ మిల్లర్ అసోసియేషన్ సమావేశం హాల్లో వ్యవసాయానికి సంబంధించి అన్ని విషయాలపై సామర్థ్యం పెంపుదల గురించి , వివిధ పంటలలో మేలైన వ్యవసాయ యాజమాన్య పద్ధతులు గురించి జిల్లా వ్యవసాయ శిక్షణ కేంద్రం బాపట్ల వారి అధ్వర్యంలో జిల్లా వ్యవసాయ శిక్షణ సమన్వయ కర్త ఎం.విజయ నిర్మల అధ్యక్షతన ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి వై రామకృష్ణ గ్రామ రైతు సేవా కేంద్ర సిబ్బందికి వ్యవసాయానికి సంబంధించి అన్ని పథకాలను వివరించటమే కాక,పని చేయుటలో వహించవలసిన శ్రద్ధ ,జాగ్రత్తలు వివరించారు.బాపట్ల ఉప్పు నీటి పరిశోధన స్థానం ప్రధాన శాస్త్ర వేత్త డాక్టర్ మధువాని మాట్లాడుతూ అధికంగా రసాయన ఎరువులు పైరుకు వేయడం వలన భూసారం కోల్పోతుంది అన్నారు.కావున భూమి సారం పరీక్షలు చేయించి వాటి ఫలితాలు ఆధారంగా సిఫారసు మేరకు ఎరువులు వినియోగించాలని తెలిపారు.వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శస్త్ర వేత్త డాక్టర్ కామాక్షి మాట్లాడుతూ వరి పంటలో వచ్చే పురుగులు,తెగుళ్ళు గురించి తెలిపారు.ఏరువాక కేంద్రం డాక్టర్ ఉషా మాట్లాడుతూ పైరు పడి పోకుండా తక్కువ నేల పరిమితి గల వరి రకాలైన బిపిటి,2841, బీపీటి 7558 రకాల , రబీ లో వేసుకోదగిన అపరాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల చీరాల సబ్ డివిజన్ లో పరిధిలోని ఏ డీ ఏ లు వ్యవసాయ అధికారులు,ప్రాంత స్థాయి రైతు సేవా సిబ్బంది పాల్గొన్నారు.

## సభ్యత్వంతో కార్యకర్తల సంక్షేమం

యువ నాయకులు గౌరీ అమర్నాథ్



వేటపాలెం నవంబర్ 8 ( జనం రిపోర్టర్ ): తెలుగు దేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడం ద్వారా కార్యకర్తల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతను ఇచ్చినట్లు తెలుగుదేశం యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్ అన్నారు.. పండుగ వాతావరణంలో మండల పరిధిలోని గడియార స్తంభం వద్ద సభ్యత్వ నమోదు కార్యక్రమని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా యువ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ సారథ్యంలో కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా ప్రారంభించిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెదేపా సభ్యత్వం తీసుకోవడం వలన ప్రమాద భీమా ఐదు లక్షల రూపాయల వరకు అందుతుందన్నారు. మండలం లో ఉన్న వారు అధిక సంఖ్యలో సభ్యత్వ నమోదు చేయించి నియోజక వర్గాన్ని ఒకటవ స్థానంలో నిలుపుదామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పార్థసారథి టౌన్ అధ్యక్షుడు పోతురాజు సీనియర్ నాయకులు పొగడ దండ వెంకటేశ్వర్లు బూత్ కన్వీనర్లు అందే శీను షమీం తెలుగుదేశం పార్టీ నాయకులు పొగడదండ వెంకట సుబ్బారావు, పొగడ దండ నరసింహ రావు, తెలుగుదేశం కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## చేవిరెడ్డికి అడ్వాన్స్ జన్మదిన
# శుభాకాంక్షలు తెలిపిన దద్దాల

**దద్దాల ఆధ్వర్యంలో నేడు కేక్ కట్టింగ్**

**కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలన్న దద్దాల**



(కనిగిరి నవంబర్ 8 జనం రిపోర్టర్ ): ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వారికి కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం అనగా నేడు ఉదయం 10 గంటలకు వైసీపీ పార్టీ కార్యాలయంలోచేవిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి వైసీపీ నాయకులు,వివిధ హొదాలలో ఉన్న ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమం జయప్రదం చెయ్యాలని కోరారు.

## మస్తిపురంలో ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు



అమరచింత వనపర్తి జిల్లా **/నవంబర్ 08(జనం రిపోర్టర్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను వనపర్తి జిల్లా మస్తిపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో గ్రామ అధ్యక్షులు సత్యన్న నాయకులు మునేప్ప ఎల్ఐసి రామన్న కురుమన్న తో పాటు పలువురు భారీ కేకును ఏర్పాటు చేశారు. కేకును కట్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ వద్ద అగ్ని ప్రమాదం



నిజామాబాద్ జిల్లా **/నవంబర్ 08(జనం రిపోర్టర్):** నగరంలోని మార్కెట్ కమిటీ వద్ద శుక్రవారం సాయంత్రం అగ్ని ప్రమాదం జరిగింది. కార్యాలయం వెనుక వైపు పెద్ద ఎత్తున చెత్తకుప్పలు పేరుకుపోయాయి. కాగా.. సాయంత్రం సమయంలో అకస్మాత్తుగా భారీ మంటలు చెలరేగడంతో స్థానిక కార్పొరేటర్ ముస్తహసిన్ వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. వారు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. భారీగా పొగలు రావడంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కు ఘన స్వాగతం



కోట్ పల్లి జనం రిపోర్టర్ (నవంబర్ 08): వికారాబాద్ జిల్లా దారుర్ మండల కేంద్ర సమీపంలో ప్రతిసారి మాదిరిగానే జరిగే మెథటిస్ట్ జాతర ఈనెల 12 నుండి 17 వరకు జరగనుంది. ఈ జాతర వేడుకల ను తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం పర్యవేక్షించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కోటపల్లి రాజు ఆధ్వర్యంలో రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా బంటారం మాజీ జడ్పిటిసి సంతోష, కోటపల్లి సంకు వెంకయ్య సంకు బాలయ్య సంకు రత్నయ్య సంకో హరీష్ వెల్చల్ రాజశేఖర్ సిద్ది సాయి తేజ కలిసి సంకు విజయ్ కుమార్ (ఇంటర్నేషనల్ ఉమెన్స్ రైడ్స్ కమిషన్ యూత్ ప్రెసిడెంట్ ) ప్రీతము ను శాలువాతో ఘనంగా సన్మానించారు.

# జిల్లా కలెక్టర్ స్పందించాలి

-జర్నలిస్టు దీక్షకు డిజేఎఫ్ మద్దతు

- ఏడవ రోజు కు చేరిన రిలే నిరహార దీక్ష



వేటపాలెం**/నవంబర్ 08(జనం రిపోర్టర్):** మండల పరిధి లో ని శిధిలావస్థలో ఉన్న పందిళ్ళపల్లి పి.హెచ్.సి భవనాన్ని తొలగించి నూతన భవనం నిర్మించాలని ఆంధ్రప్రదేశ్ డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫోరం (డి జె ఎఫ్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. జిల్లా యంత్రాంగం స్పందించాలని గత ఏడు రోజులుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద రిలే నిరాహార దీక్ష చేస్తున్న స్థానిక జర్నలిస్టు చెరుకూరి రాంబాబుకు డీజేఎఫ్ రాష్ట్ర ప్రతినిధి ఎన్.నాగార్జున రెడ్డి శుక్రవారం మద్దతు తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా స్థానిక ప్రజలు ప్రభుత్వం దృష్టికి వినతి పత్రాల ద్వారా సమస్యను తీసుకువెళుతున్నప్పటికీ ఇప్పటివరకు పరిష్కరించకపోవడం వైద్యశాఖ అసమర్థతకు అద్దం పడుతుందని నాగార్జున రెడ్డి అన్నారు. తక్షణమే జిల్లా యంత్రాంగం, ప్రభుత్వం స్పందించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని నిర్మించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా దీక్ష చేస్తున్న జర్నలిస్టు చెరుకూరి రాంబాబు మాట్లాడుతూ వైద్యశాఖ అసమర్థత నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు నిరుపయోగమయ్యాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన సాయి, హెరిటేజ్ సొసైటీ రొండా దశరద్, రాజేష్, అనుభవ వెంకటేశ్వర్లు స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ వలయంలో పొన్నూరు ప్రధాన రహదారులు.

పొన్నూరు **/నవంబర్ 08(జనం రిపోర్టర్):** గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం రోజురోజుకు ట్రాఫిక్ చక్రబంధంలో చిక్కుకుంటుంది. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 9 గంటల వరకు నిత్యం ప్రధాన రహదారు లు అంబేద్కర్ సెంటర్ ,రేపల్లె బస్టాండ్, గుంటూరు బస్టాండ్ వద్ద ఆటోలు, ద్విచక్ర వాహనాలు ఎక్కడపడితే అక్కడ నిలుపుదల చేసి ట్రాఫిక్కుకు అంతరాయం కలిగిస్తున్నారు. పొన్నూరు అంబేద్కర్ సెంటర్ కూడలి వద్ద ఆటోలు, నెట్టుడు బండ్లు పెట్టటం వలన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. సాయంత్రం వేళల్లో వివిధ పనులను ముగించుకొని గమ్యానికి చేరుకునే వారు రోజు ట్రాఫిక్ సమస్యను ఎదుర్కొంటున్నారు. నటనడి బొడ్డున ఇంత ట్రాఫిక్ జామ్ జరుగుతున్న పోలీసులు కన్నెత్తి కూడా చూడటం పోవటం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలు పొన్నూరులో పోలీసులు ఉన్నారా !అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎస్ పి పి రోడ్డు గాంధీ బొమ్మ సెంటర్లో నిత్యం ట్రాఫిక్ జామ్ అయి గంటల తరబడి వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. సాయంత్రం వేళల్లో పొన్నూరు పట్టణ ప్రాంతంలో మహారాణి నిర్వహించవలసిన పోలీసులు దరిదాపులు కూడా రావటం లేదని విమర్శలు వెల్లవెత్తుతున్నాయి. ఇప్పటికైనా పట్టణ పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ కట్టడి చేయాలని పట్టణ పుర ప్రజలు, వాహన చోదకులు కోరుతున్నారు.

## భక్త జనసంద్రంగా మారిన కురుమూర్తి కొండలు

**అంగరంగ వైభవంగా ఉద్దాల ఉత్సవం**

**ఉద్దాలకు ప్రత్యేక పూజలు చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.ఎం.ఆర్**

**మేల తాళాలు మంగళ వాయిద్యాలు శివసత్తులు లక్షలాది భక్తుల మధ్య ఉద్దాల మండపానికి చేరుకున్న స్వామివారి పాదుకలు**



**/నవంబర్ 08(జనం రిపోర్టర్):** పాలమూరు జిల్లా చిన్నచిత్తకుంట మండలం అమ్మపురం గుట్టల్లో వెలిసిన శ్రీశ్రీ కలియుగ వెంకటేశ్వర స్వామి కురుమూర్తి బ్రహ్మోత్సవాలు ఉద్దాల ఉత్సవం శుక్రవారం సాయంత్రం అంగరంగ వైభవంగా కన్నుల పండువగా కొనసాగింది. చిన్న వడ్డేమాన్ వద్ద దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి స్వామి వారి పాలుకలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ బందోబస్తు భాజా భజంత్రీల మధ్య స్వామివారి ఉద్దాలు ఊరేగింపుగా కురుమూర్తి ఆలయానికి





చేరుకున్నాయి. ఉద్దాల ఉత్సవాన్ని తిలకించేందుకు తెలంగాణ ఆంధ్ర కర్ణాటక మహారాష్ట్ర నుండి భక్తులు లక్షలాదిగా తరలివచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా దేవస్థాన కమిటీ సభ్యులు, పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.



## డీఈవోని కలిసిన కేజీబీవీ యూనియన్ నాయకులు





నిజామాబాద్ జిల్లా **/నవంబర్ 08(జనం రిపోర్టర్):** ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ యూనియన్ (టి యు సి ఐ)ఆధ్వర్యంలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన జిల్లా విద్యాధికారి (డిఈఓ) అశోక్ కు శుభాకాంక్షలు తెలియజేసి, కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వెంకన్న కేజీబీవీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు హేమలత, టియుసిఐ జిల్లా నాయకులు టి.విటల్, డి.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ వద్ద అగ్ని ప్రమాదం




నిజామాబాద్ జిల్లా/నవంబర్ 08(జనం రిపోర్టర్): నగరంలోని మార్కెట్ కమిటీ వద్ద శుక్రవారం సాయంత్రం అగ్ని ప్రమాదం జరిగింది. కార్యాలయం వెనుక వైపు పెద్ద ఎత్తున చెత్తకుప్పలు పేరుకుపోయాయి. కాగా.. సాయంత్రం సమయంలో అకస్మాత్తుగా భారీ మంటలు చెలరేగడంతో స్థానిక కార్పొరేటర్ ముస్తహసిన్ వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. వారు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. భారీగా పొగలు రావడంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రోజుల తరబడి లీకులు..





పొన్నూరు **/నవంబర్ 08(జనం రిపోర్టర్):** పొన్నూరు పురపాలక సంఘం పరిధిలో 18 వ వార్డు జిబిసి రోడ్డు వివేక పాఠశాల ఎదురు నెలరోజుల నుంచి ప్రధాన వాటర్ పైపులైను పగిలి నీరు వృధాగా పోతుంది. త్రాగునీరు కలుషితమై పలు రోగాలు వ్యాపించే ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పురపాలక సంఘం అధికారులు నెలరోజులు కావస్తున్న చూసి చూడనట్లు వ్యవహరించడం పై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నీరు కలుషితమైతే డయేరియా ప్రబలి ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని వారు ఆరోపించారు. నిత్యం అధికారులు పర్యవేక్షిస్తున్న ఈ సమస్యను పదిలంగానే ఉంచాలని వారు తెలిపారు. నీరు కలుస్తాం కాకముందే సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించాలని వారు కోరారు.

## విజయవంతం గా పూర్తి అయినా వైద్య శిబిరం



వేటపాలెం **/నవంబర్ 08(జనం రిపోర్టర్):** మండల పరిధి లో ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక సర్వోదయ కాలనీలోని ఎంపిపి స్కూల్ నందు గురువారం నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో రక్త పరీక్షలు, కంటి పరీక్షలు, ఈసీజీ, అనేక రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు మాట్లాడుతూ ఈ కాలనీలో అందరూ నిత్యం పనులు చేసుకుంటూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించేందుకు వైద్యశాలకు వచ్చే సమయం కుదరనందున ప్రజాభీష్టం మేరకు సాయంత్రం 5 నుండి 8 గంటల వరకు వైద్య శిబిరం నిర్వహించామని, వేటపాలెం పంచాయితీలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారని,





వైద్య శిబిరం విజయవంతమైందని, ఇదేవిధంగా పేద ప్రజల కోసం సాయంత్రం వేళల్లో విద్య శిబిరాలు నిర్వహిస్తామని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే పని చేసేందుకు శరీరం సహకరిస్తుందని, కావున ఆరోగ్యం పట్ల పేద ప్రజలు శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం పిహెచ్సీ వైద్యులు డాక్టర్ వై. స్వాతి కిరణ్, డాక్టర్ సాయి వైష్ణవి, డా. జాకబ్, డా. జ్యోతిర్మయి, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, పట్టభద్రుల సంఘం, రోటరీ క్లబ్ ప్రతినిధులు, స్థానిక పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# విజయనగరం స్థానిక సంస్థల వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా చిన అప్పలనాయుడు



**అమరావతి,:** విజయనగరం స్థానిక సంస్థల వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడిని వైఎస్ జగన్ ప్రకటించారు. విజయనగరం జిల్లా నేతల సమావేశంలో వైఎస్ జగన్ ఈ నిర్ణయం తీసుకున్నారు. పార్టీ నేతల అభిప్రాయం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. వైసీపీ సీనియర్ నేత చిన అప్పలనాయుడు 4 సార్లు ఎమ్మెల్యేగా పనిచేశారు. అప్పల నాయుడు బొబ్బిలి నుంచి 4సార్లు గెలిచారు. 2019లో ప్రొటెం స్పీకర్‌గా పనిచేసిన అనుభవం ఉంది. ఈ నెల 28న విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ సీటుకు ఎన్నికలు జరగనున్నాయి. అంటే గట్టిగా ఇరవై రోజులు మాత్రమే ఉంది. ఈ నేపథ్యంలోనే వైసీపీ సీనియర్ నాయకుడిని బరిలో నిలిపింది. విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పల నాయుడును నిర్ణయించామని వైసీపీ అధినేత జగన్ పేర్కొన్నారు. పార్టీ నాయకుల అభిప్రాయాలను తీసుకుని నిర్ణయించామన్నారు. పార్టీ నాయకులు వ్యక్తం చేసిన ఏకాభిప్రాయం మేరకు అప్పలనాయుడు పేరు ప్రకటించామని వెల్లడించారు. విశాఖ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ తూర్పుకాపు సామాజిక వర్గానికి చెందిన సీనియర్‌నేత బొత్సకు అవకాశం కల్పించామన్నారు. ఈసారి వెలమ సామాజిక వర్గానికి చెందిన అప్పలనాయుడును పార్టీ నేతలంతా బలపరిచినందున ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. అనుభవం, సామాజిక వర్గం రీత్యా అప్పలనాయుడు పేరు ప్రకటించామన్నారు. అప్పలనాయుడు అనుభవజ్ఞుడు, సీనియర్ అయినందున అందరి గౌరవాన్ని పొందుతారన్నారు. సమిష్టి కృషితో విశాఖపట్నం ఎమ్మెల్సీ స్థానాన్ని గెలిచామని వెల్లడించారు. విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీని కూడా అదే స్ఫూర్తితో గెలుచుకోవాలన్నారు. విజయనగరం జిల్లాల్లో స్థానిక సంస్థలకు చెందిన మొత్తం ప్రతినిధుల సంఖ్య 753 అని.. ఇందులో 592 మంది వైఎస్సార్సీపీ స్థానిక సంస్థల ప్రతినిధులుగా గెలుపొందిన వారు ఉన్నారన్నారు.

# పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు వైసీపీకి హెల్ప్ అవుతున్నాయా



**అమరావతి,:** జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇటీవలి కాలంలో చేసిన వ్యాఖ్యలు వైసీపీకి హెల్ప్ అవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ విషయంలో అధికారుల తీరును తప్పుబట్టారు పవన్ కళ్యాణ్. ఏకంగా హోమ్ మినిస్టర్ పదవిని తీసుకుంటానంటూ సంచలన ప్రకటన చేశారు. ఇక ఇటీవల ఓ ప్రభుత్వ స్కూల్ ను సందర్శించిన ఆయన ప్రైవేట్ స్కూల్ కంటే బాగున్నాయంటూ మెచ్చుకున్నారు. ఈ వీడియోలను వైసీపీ సోషల్ మీడియా బలంగా ఉపయోగిస్తూ ఉంది. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు చూస్తుంటే తాము ప్రతిపక్షంలో ఉండి చెబుతోంది నిజమేనని వైసీపీ నాయకులు అంటున్నారు. రాష్ట్రంలో అరాచకాలు పెరగడంతోనే పవన్ కళ్యాణ్ ఇలాంటి వ్యాఖ్యలు చేశారని వైసీపీ తన వాయిస్ ను వినిపిస్తూ ఉంది. ఇక గత ప్రభుత్వ హయాంలో నాడు-నేడు కింద స్కూల్స్ అభివృద్ధి బాగా జరిగిందని, అది చూసే పవన్ కళ్యాణ్ మెచ్చుకున్నారంటూ వైసీపీ విభాగం ఈ వీడియోలను వైరల్ చేస్తూ వస్తోంది. 2017లో పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ అధినేతగా పాఠశాలలను సందర్శించిన ఫోటోలను, ఇప్పుడు డిప్యూటీ సీఎం హోదాలలో చేసిన పర్యటనల సమయంలో ఉన్న స్కూల్స్ ఫోటోలను కూడా తెగ వైరల్ చేస్తూ ఉన్నారు. ఏది ఏమైనా ఈ రెండు సంఘటనలు వైసీపీకి బాగా హెల్ప్ అయ్యాయి.

# జగన్‌కు ఏపీ హైకోర్టు షాక్



**అమరావతి,:** విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల విషయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి బిగ్ షాక్ తగిలింది. పార్టీ ఫిరాయించిన శాసన మండలి సభ్యుడు ఇందుకూరి రఘురాజుపై పడిన అనర్హత వేటును ఏపీ హైకోర్టు కొట్టివేసింది. అది చట్ట విరుద్ధమైనదంటూ తేల్చింది. వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుపై గతంలో శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు అనర్హత వేటు వేసిన విషయం తెలిసిందే. రఘురాజు భార్య తెలుగుదేశం పార్టీలో చేరడం, ఆయన ఆ పార్టీకి అనుబంధంగా కొనసాగుతున్న నేపథ్యంలో- ఫిరాయింపుల నిరోధక చట్టం కింద మండలి ఛైర్మన్ ఈ చర్య తీసుకున్నారు. దీన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు రఘురాజు. ఎలాంటి వివరణ కోరకుండా, షోకాజ్ నోటీస్ జారీ చేయకుండా శాసన మండలి ఛైర్మన్ ఏకపక్షంగా ఈ నిర్ణయం తీసుకున్నారని పిటీషన్‌లో పొందుపరిచారు. తాను ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని ఉల్లంఘించలేదని అన్నారు. ఒక పార్టీ నుంచి చట్టసభకు ఎన్నికైన సభ్యుడు మరో పార్టీలో చేరితేనే ఫిరాయింపుల నిరోధక చట్టం వర్తిస్తుంది. ఆయన కుటుంబ సభ్యులు ఎవరైనా పార్టీ ఫిరాయించితే ఇది వర్తింపు కాదు. ఈ నిబంధన కింద రఘురాజుపై వేసిన వేటును ఏపీ హైకోర్టు కొట్టివేసింది. ఫలితంగా- మండలి సభ్యుడిగా పూర్తి కాలం పాటు అంటే 2027 నవంబర్ వరకూ కొనసాగడానికి వీలు కల్పించినట్టయింది. ఈ నేపథ్యంలో విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కోసం ఈసీ ఇదివరకే విడుదల నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికలను వైఎస్ఆర్సీపీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. పార్టీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే శంభంగి చిన అప్పల్నాయుడిని ఎంపిక చేసింది. ఆయన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసిన కొన్ని గంటల్లోనే ఏపీ హైకోర్టు తీర్పు వెలువడటం చర్చనీయాంశమైంది. ఇందుకూరి రఘురాజు పూర్తి కాలం పాటు కొనసాగానికి ఏపీ హైకోర్టు అనుమతి ఇచ్చిన నేపథ్యంలో- ఇక విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఉండకపోవచ్చనే అంచనాలు ఉన్నాయి. హైకోర్టు తీర్పునకు అనుగుణంగా ఈ ఉప ఎన్నిక నోటిఫికేషన్‌ను ఈసీ రద్దు చేసే అవకాశాలు లేకపోలేదు.

# కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు..




హైదరాబాద్ : నేడు జరిగిన మంత్రివర్గ సమావేశంలో కేంద్రం కీలక నిర్ణయాలు తీసుకుంది. క్యాబినెట్ సమావేశం పూర్తయిన తర్వాత.. కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ.. క్యాబినెట్ నిర్ణయాలను వెల్లడించారు. పీఎం విద్యాలక్ష్మి పథకానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ పథకం ద్వారా ప్రతి సంవత్సరం 22 లక్షలమంది విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది. దేశంలో 860 విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు కేంద్రం హామీతో పీఎం విద్యాలక్ష్మి పథకం ద్వారా రూ.7.50 లక్షల వరకూ రుణం లభించనుంది. ఈ రుణంలో 75 శాతం రుణం వరకూ కేంద్రప్రభుత్వం బ్యాంకులకు గ్యారంటీ ఇవ్వనుంది. రూ.8 లక్షల లోపు వార్షిక ఆదాయం ఉన్నవారికి ఈ పథకం వర్తిస్తుంది. అలాగే రూ.10 లక్షల వరకూ ఉన్న రుణాలపై 3 శాతం వడ్డీ రాయితీ లభించనుంది. యువత నాణ్యమైన విద్య అభ్యసించేందుకు పీఎం విద్యాలక్ష్మి పథకం తోడ్పడుతుంది. అలాగే.. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు రూ.10,700 కోట్ల వర్కింగ్ క్యాపిటల్ కేటాయించేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. ఎఫ్ సీఐ ఆపరేషన్ సామర్థ్యాన్ని పెంచుకునేందుకు కేంద్రం భారీగా నిధులు కేటాయించింది. 2004-14 సంవత్సరాలతో పోల్చితే.. 2014-2024 సంవత్సరాల మధ్య రైతులకు 4 రెట్లు అధికంగా ఆహార సబ్సిడీ అందిందని మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.

# ఉద్యోగుల జీవిత బీమా పథకం



ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు ఉద్యోగ, ఉపాధ్యాయులకు వారి సర్వీస్‌కు సంబంధించి పలు ప్రయోజనకర ఉత్తర్వులను వెలువరించడం జరిగిం ది. అందులో భాగంగానే ప్రభుత్వ జీవిత బీమా పథకంను ఏర్పాటు చేశారు. ఈ పథకం ముఖ్య ఉద్దేశము ప్రభుత్వ సర్వీసులో ఉండి మరణించిన ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు రక్షణ, పదవీ విరమణ పొందిన వారికి పెద్ద మొత్తంలో ఆర్థిక వనరుల కల్పించే ఉద్దేశంతో ప్రారంభించబడింది.

## బీమా పథకం ముఖ్యాంశాలు..

1.11. 1956 తర్వాత నియామకం కాబడిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఈ పథకంలో సభ్యునిగా చేరాలి. 20 సంవత్సరములు నిండిన 56 సంవత్సరాల లోపు వయసు గలవారికి సభ్యులుగా చేరుటకు అర్హత కలదు. ఉద్యోగులు ఈ పథకంలో చేరడానికి కనీసం సంవత్సరం సర్వీస్ చేసి రెగ్యులర్ స్కేలు పొందుతూ ఉండాలి. నెలసరి మూల వేతనం అనుసరించి ప్రీమియం చెల్లించాలి. నెలసరి ప్రీమియం ను డ్రాయింగ్ అధికారి ఉద్యోగి వేతన బిల్లు నుంచి మినహాయించి నిర్ణీత షెడ్యూల్ బిల్లుతో పాటు ట్రెజరీ అధికారులకు సమర్పించాలి. స్లాబ్ రేటు కంటే మూలవేతనంలో 20% లేదా 20 వేల రూపాయలు మించకుండా ఏది తక్కువ అయితే అది ఇన్సూరెన్స్ డైరెక్టర్ అనుమతితో ప్రీమియం పెంచుకునే అవకాశం ఉంది. ఆదాయం పన్ను లెక్కింపులో సెక్షన్ 80సి కింద సంవత్సర కాలంలో చెల్లించిన మొత్తానికి మినహాయింపు ఉంటుంది. ఆయా స్లాబ్స్ ప్రకారం ప్రీమియం చెల్లించాలి. మొదటి ప్రీమియంను మినహాయించిన తర్వాత, సదరు ప్రీమియం మొత్తం, టోకెన్ నెంబర్, తేదీ, మినహాయించిన నెల మొదలగు వివరాలతో నిర్ణీత దరఖాస్తును సంబంధిత అధికారి ద్వారా జిల్లా ఇన్సూరెన్స్ అధికారికి పాలసీ జారీకై పంపుకోవాలి. అదేవిధంగా మూలవేతంలో పెరుగుదల సంభవించి స్లాబులు మారినప్పుడు కూడా మరల నిర్ణీత దరఖాస్తును రెండవ పాలసీ కేటాయింపునకై పంపాలి.

## పాలసీ నిలుపుదల కాదు..

జీత నష్టపు సెలవులో ఉండి, ఏ ఇతర కారణాల వల్లనైనా ప్రీమియం చెల్లించబడనప్పుడు పాలసీ నిలుపుదల కాదు. విధి నిర్వహణలో చేరిన పిదప, చెల్లించాల్సిన బకాయిలను వడ్డీతో సహా రికవరీ చేయాలి. ఏ ఇతర కారణాలవల్ల పాలసీదారుని జీతం తగ్గింపబడినను తప్పనిసరిగా అమల్లో ఉన్న ప్రీమియంనే చెల్లించాలి. పాలసీదారులు భార్య, భర్త, పిల్లలను, అదే విధంగా చట్టబద్ధమైన వారసులను నామినీలుగా సూచించవచ్చు. జిల్లా ఇన్సూరెన్స్ అధికారి పాలసీలను పదవీ విరమణ తేదీ నాటికి మెచ్యూర్ అగునట్లు జారీ చేస్తారు. పాలసీదారు అనగా ప్రభుత్వ ఉద్యోగి వాలంటరీ రిటైర్మెంట్, మెడికల్ ఇన్వాలిడేషన్, ఇతర కారణాలవల్ల పదవీ విరమణ గావిస్తే ఆ తేదీ వరకు నిబంధనలకు లోబడి పాలసీ సరెండర్ విలువను పొందవచ్చు. పాలసీ మెచ్యూర్ తేదీ వరకు మిగిలిన ప్రీమియం చెల్లిస్తూ మెచ్యూర్ తేదీ నాడు పాలసీ విలువను బోనస్‌తో సహా పొందవచ్చును.

సాధారణ బీమా కంటే బోనస్ ఎక్కువ

సాధారణ ఎల్ఐసీ కానీ ఇతర ప్రైవేటు ఇన్సూ రెన్సుల కంటే ఈ పథకంలో చెల్లించే బోనస్ ఎక్కువ. ప్రతీ 1000 రూపాయలకు 85% బోనస్ చెల్లించబడుతుంది. ప్రతి ఉద్యోగి సర్వీస్ పుస్తకం లో పాలసీ నెంబరు, నామినీ పేరు, చెల్లిస్తున్న నెలసరి ప్రీమియం, మెచ్యూరిటీ తేదీ, మెచ్యూరిటీ విలువ మొదలగు వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలి. ప్రీమియం పెరిగి రెండో పాలసీ మంజూరు కాబడినప్పుడు కూడా సదరు వివరాలు నమోదు చేయాలి. ప్రతి ఆర్థిక సంవత్సరం పూర్తి అయిన పిదప అకౌంట్స్ స్లిప్పులను పొంద వచ్చును. పాలసీలో నిలువ ఉన్న మొత్తంపై 90% వరకు ఆయా కారణాలపై రుణాలను పొందవచ్చును. ఈ రుణాన్ని తిరిగి 12 నుంచి 48 వరకు వాయిదాలు మించకుండా తిరిగి చెల్లించాలి.

## పాలసీదారు శాశ్వతంగా అశక్తుడైతే..

దురదృష్టవశాత్తు పాలసీదారుడు శాశ్వతంగా అశక్తుడైతే, భవిష్యత్తులో కట్టబడే ప్రీమియంను నుండి గరిష్టంగా నెలకు 500 రూపాయల వరకు రద్దు పరచవచ్చును. డెత్ క్లెయిములకై రిఫండ్ ఫారం నెంబర్ -2 అడ్వాన్స్ రసీదు స్టాంపుతో, పాలసీ బాండ్, డెత్ సర్టిఫికెట్ సమర్పించి సంబంధిత మొత్తాన్ని పొందాలి. ఇతర క్లెయిములకు రిఫండ్ ఫారం, అడ్వాన్స్ రసీదు స్టాంపుతో, పాలసీ బాండ్‌ను అదేవిధంగా పాలసీ జతచేస్తూ పనిచేసిన కార్యాలయం డ్రాయింగ్ అధికారి ద్వారా పంపి క్లెయిమ్ పొందవచ్చును. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 212 ఆర్థిక, ప్రణాళిక శాఖ తేదీ 17.12.97 ద్వారా ఈ పథకాన్ని పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు కూడా 1998 నుండి వర్తింపచేశారు.

# ఈ నోబుల్ గ్రహీతలు... చెప్పిన పాఠాలు మనకేనా?



రాజకీయ విధానాలు, దేశంలో వివిధ సంస్థలను స్థాపించుకోవడం పైనే దేశ సౌభాగ్యం అభివృద్ధి ఆధారపడి ఉంటుందని చెప్పినందుకు గాను డారన్ అసెమోగ్లు , జేమ్స్ ఏ రాబిన్సన్, సైమన్ జాన్సన్‌లకు 2024 సంవత్సరానికి అర్థశాస్త్రంలో నోబెల్ బహుమతి వచ్చింది. కొన్ని దేశాలు అద్భుతమైన ప్రగతిని ఎందుకు సాధించాయి, మరికొన్ని అట్టడుగున ఎందుకు ఉన్నాయి? కారణాలు ఏమిటి? ఆ దేశాలకు ఉన్న వనరుల్లో ఉన్న తేడానా? లేక అత్యుత్తమ ఆర్థిక విధానాలను అర్థం చేసుకొని చేపట్టడంలో నాయకుల వైఫల్యమా? కొన్ని దేశాల్లో వందేళ్ల పాతుకు పోయిన సంప్రదాయ సంస్కృతి సాహసోపేత అడుగులు వేయకుండా ప్రజల చొరవను నీరుగారుస్తోందా? పై మూడు ప్రశ్నలకు జవాబులు ఇస్తూ ఆర్థిక ప్రగతికి తోడ్పడే రాజకీయాలను సంస్థాగత ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించినందుకు 2024 నోబెల్ బహుమతిని వీళ్లు అందుకున్నారు. అయితే, ఆయా దేశాల ఆర్థిక అభివృద్ధి ఆ దేశంలో ఉన్న సంస్థలపై ఆధారపడి ఉంటుందని ఈ నోబెల్ గ్రహీతలు తెలియజేసినారు.

## రాజ్యం జోక్యం తప్పదు కానీ..

1776లో వెల్త్ ఆఫ్ నేషన్స్ అనే గ్రంథాన్ని అర్థశాస్త్ర పితామహుడు ఆడమ్ స్మిత్ రాసినప్పటి నుంచి 1930లలో ప్రపంచంలో ఆర్థిక మాంద్యంతో ప్రపం చ దేశాలు అతలాకుతలం అయ్యేంత వరకు ప్రభు త్వం ఆర్థిక వ్యవస్థలో జోక్యం చేసుకోకూడదని ఆర్థిక శాస్త్రవేత్తలు నమ్మేవారు. సప్లై దానంతట అదే డిమాండ్‌ను సృష్టించుకుని సంపూర్ణ ఉద్యోగితతో ఆర్థిక వ్యవస్థ ముందుకు సాగుతూ ఉంటుందని నమ్మేవారు. ఆర్థిక మాంద్యం ఏర్పడిన తర్వాత ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్త జాన్ మేనార్డ్ కీన్స్ 1936లో 'ది జనరల్ థియరీ ఆఫ్ ఎంప్లాయిమెంట్ ఇంట్రెస్ట్ అండ్ మనీ' అనే గ్రంథం రాసి రాజ్యం ఆర్థిక వ్యవస్థలో జోక్యం చేసుకోకుంటే సప్లై దానంతట అదే డిమాండ్‌ను సృష్టించుకోలేదు సంపూర్ణ ఉద్యోగిత కూడా సాధ్యం కాదు, ఆర్థిక అభివృద్ధి జరగదని తెలియజేసినారు. ఆనాటి నుంచి ప్రపంచ నాయ కులు అనేక సంస్థలను స్థాపించుకుంటూ తమ రాజకీయ విధానాల ద్వారా ఆయా దేశాల ఆర్థిక అభివృద్ధిని సాధించుకున్నారు. 2024లో అర్థశాస్త్రంలో నోబెల్ బహుమతి పొందిన వారు ఆర్థిక వ్యవస్థపై రాజకీయాల మంచి చెడు ప్రభావాన్ని వివరించడం జరిగింది. దేశంలోని వివిధ సంస్థల పనితీరుల వలనే దేశ పురోగతి జరుగుతుందని తెలియజేశారు.

## ఆర్థిక అభివృద్ధికి వారే అవరోధం!

రాజకీయ విధానాలు సంస్థలు కల్పించే అవకాశాలు వలన ఆశ్రిత పక్షపాతాలు లేకుండా మార్కెట్లో గుత్తాధిపత్యం లేకుండా సమాజంలో సమన్యాయ పాల నతో న్యాయవ్యవస్థకు స్వతంత్రత ఉండి విద్యావ్యాప్తి బాగా జరిగి కొత్త ఆవిష్కరణలకు వ్యక్తుల చొరవకు అడ్డంకులు లేకుండా ప్రోత్సాహకాలు సంస్థలు కల్పించగలిగితే దేశాభివృద్ధి గణనీయంగా ఉంటుంది. ఈ కోణం నుంచి చూస్తే మన దేశంలో సంస్థల పనితీరు గానీ, రాజకీయ విధానాలు కానీ అస్తవ్యస్తంగానే కనబడుతుంది. ఎన్నికల్లో వేల కోట్లు వెదజల్లే రాజకీయ సంస్కృతి అడుగడుగునా పైరవీలు అన్ని స్థాయిలో లంచాలు పాలక పార్టీలకు అధికారులు బానిసలుగా ఉండడం ప్రజా జీవితంలో నైతికత లోపించడం, మత సంస్కృతి, సంకుచిత తత్వాన్ని ప్రోత్సహించే కుల భావాలు, వీటిని నియంత్రించే వ్యవస్థలు లేకపోవడం మన దేశంలో స్పష్టంగానే అడుగడుగునా కనిపిస్తున్నది. ముఖ్యమైన వ్యవస్థలు నిష్పక్షపాతంగా పనిచేయించే దేశాలు అభివృద్ధి చెందవు. ఉదాహరణకు అమెరికాలోని విద్యాసంస్థలు ఆ దేశ అభివృద్ధికి ఎంతగానో దోహదపడ్డాయి. సాంకేతిక నైపుణ్యాన్ని అందించే సంస్థలు బలంగా ఉన్నందువలన జపాన్, చైనా దేశాల అభివృద్ధి ఆకాశాన్నింటింది. మన దేశంలో ఉన్న వ్యవస్థలు ముఖ్యంగా కులం, మతం అభివృద్ధికి అవరోధంగా ఉన్నాయి. దేశ జనాభాలో ఐదు శాతం లోపే ఉన్న అగ్ర వర్ణాల వారి ఆధిపత్యం దేశ ఆర్థిక అభివృద్ధికి అవరోధంగా ఉన్నది.

## ఆత్మ నిర్భర్ భారత్ ఎక్కడ?

మన పాలకుల మాటల్లో ఆత్మ నిర్భర్ భారత్ అంటే ఇంతవరకు అన్ని రంగాల్లో మన దేశం సాధించిన ఫలితాలను పునాదులుగా చేసుకొని స్వయం ఆధారిత భారత్‌ని నిర్మించడమే. దేశ ప్రజలకు కొత్త ఉత్తేజాన్నిస్తూ భారతదేశమంటే స్వయం ఆధారిత దేశం అని, ఇది ఐదు మూల సూత్రాలుగా పని చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆత్మ నిర్భర్ భారత్ ప్రకటన చేశారని మనందరికీ తెలుసు. మన ఆర్థిక వ్యవస్థను ఇంకా అభివృద్ధి చేయడం, అవస్థాపన సౌకర్యాలు అధికంగా కల్పించడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడం, జనాభాను మానవ వనరులుగా మలుచుకోవడం, వారిని దేశానికి ఉపయోగపడే విధంగా చేయడం, వారి ఆదాయ ఉపాధి ఉద్యోగ కల్పన కల్పించడం, దేశం స్వయం ఆధారితంగా ఎదగడం స్థానిక ఉత్పత్తులను పెంపొందించడం వాటిని ప్రపంచవ్యాప్తం చేయడం వంటి అంశా లతో అన్ని వర్గాల ప్రజలకు ఆర్థిక దన్నుగా ఈ ఆత్మ నిర్భర్ భారత్ ప్రణాళిక ఉంటుందని దేశ ప్రజలు ఆశించారు.

## కార్పొరేట్‌కు అప్పగింత

అయితే దీనిని భిన్నంగా ప్రభుత్వమే ఉపాధి కార్యక్రమాలు చేపట్టకుండా దేశ వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ రంగానికి అప్పగించడం చూస్తుంటే ఆశ్చర్యమేస్తుంది. విద్య, వైద్యరంగ సంస్థలు ఎక్కువగా మన దేశంలో ప్రైవేట్ రంగం లోనే ఉన్నాయి. ఈనాడు స్వదేశీ పెట్టుబడిదారుల నుండి విదేశీ పెట్టుబడిదారుల వరకు జాతీయ వనరుల పైన, ప్రభుత్వ రంగ సంస్థల పైన ఆధిపత్యం కోసం పెట్టుబడిదారుల చేతుల్లోకి పెట్టడం ప్రభుత్వాలే నేరుగా వీరికి ఆర్థిక అభివృద్ధి అప్పగించడం శోచనీయం. రాజకీయ విధానాలు అలా ఉంటే దేశంలో అభివృద్ధిని ఆటకం పరిచే అవినీతి నియం త్రణ అంతంత మాత్రమే. డెమోక్రసీ మనదేశంలో ప్లూటోక్రసీగా మారిపోయింది. అవినీతితో కూడుకు న్న ఆర్థిక వృద్ధి ఆర్థిక అభివృద్ధి కాదు. మన దేశంలో జరుగుతున్నది అవినీతితో కూడుకున్న ఆర్థిక వృద్ధి. అందుకే ప్రజలందరూ అభివృద్ధిలో పాలుపంచుకోలేక వృద్ధి ప్రక్రియల సమ్మితం కాలేక ఆదాయాలు తమకు దక్కకపోగా కనీస జీవన ప్రమాణాన్ని కూడా పొందలేని స్థితిలో ఉండడానికి దేశంలో ఉన్న విధానాలు వ్యవస్థలు కారణభూతాలుగా ఉన్నాయి.

## పాలించడం అంటే అమ్మేయడమేనా?

దేశంలో డెమోక్రసీని నడిపిస్తున్నది ప్లూటోక్రసీ అందువల్ల ప్రజలు నిస్సహాయ స్థితిలోకి వెళ్లారు. వారికి ఉచితాలే గతి అయినాయి. ఉచితాలు అందించే వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవడంలో మన పాలకులు నిమగ్నం అవడం శోచనీయం. మన పాలకులు బిలియనీర్లను నమ్ముకొని దేశ సంపాదన వారికి అప్పగించి తద్వారా దేశం అభివృద్ధి జరిగిపోతున్నదని, ఉపాధి అవకాశాలు పెరిగిపోతాయని టముకు వాయించుకుంటూ, మేము పాలించే వాళ్లమే కానీ వ్యాపారాలు చేసే వాళ్లం కాదని భావిం చడం వలన దేశాభివృద్ధికి తోడ్పడే వ్యవస్థలే నిర్వీర్యమైనాయి. ముఖ్యంగా 1991లో నూతన ఆర్థిక విధానాలు చేపట్టినప్పటి నుంచి వివిధ ప్రభుత్వ సంస్థల పాత్ర గణనీయంగా తగ్గిపోయింది. ఉత్పత్తి ప్రక్రియ పెట్టుబడిదారుల చేతుల్లోకి పోయింది 1991లో ఇద్దరే ఇద్దరు బిలియనీర్లు ఉన్న మన దేశంలో నేడు 334కి చేరినారు. జీడీపీ రీత్యా మన దేశం ప్రపంచ దేశాలలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయితే ప్రజల జీవన ప్రమాణాల రీత్యా 193 దేశాలలో 134వ దేశంగా ఉండడం దేశంలో వివిధ సంస్థల రాజకీయాల విధానాల పనితీరు తేటతెల్లమవుతున్నది. నోబెల్ గ్రహీతలు చెప్పినట్లుగానే మన దేశంలో జరుగుతున్నది.

# దళిత బంధు మంచిదే కానీ..




శతాబ్దాలుగా ఎస్సీ వర్గాల ప్రజలకు జరిగిన తీవ్రమైన అన్యాయాన్ని గుర్తించి, గత ప్రభుత్వం "దళిత బంధు" కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా ఎస్సీ కుటుంబాలను బహుళ దిశల దృక్పథంలో భాగంగా ఆహార భద్రత, విద్య, సామాజిక భద్రత వంటి ఉన్న హక్కులతో పాటు, ఆ కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని పెంచుతుంది. సంప్రదాయ బ్యాంకు రుణాల కంటే భిన్నంగా, ఈ కార్యక్రమం ప్రతి ఎస్సీ కుటుంబానికి రూ.10 లక్షలను ఒకసారి మూలధన సహాయం వంద శాతం గ్రాంట్/ సబ్సిడీగా అందిస్తుంది.

## రాజకీయ ప్రభావం ఎక్కువ ఉండటంతో..

అయితే, దళిత బంధు అమలు పలు విమర్శలకు గురైంది. కానీ రాష్ట్రానికి సంపదను సృష్టించడానికి, రాష్ట్ర జీడీపీకి తోడ్పడటానికి దళిత వర్గాలలో ఉన్న ప్రస్తుత వ్యాపారులను ప్రోత్సహించడం అవసరం. దళిత బంధు కేవలం దళితులను ఉద్యోగార్తులుగా మలచడం మాత్రమే కాకుండా, వారిని ఉద్యోగ ప్రదా తలు, పన్ను చెల్లింపుదారులు.. దేశ నిర్మాణకర్తలుగా మార్చడానికి తోడ్పడుతుంది. పేదరిక నిర్మూలన ఆర్థిక అభివృద్ధిలో ఒక ప్రధాన సవాలుగా మిగిలిపోతుంది. భారతీయ సమాజంలో అత్యంత దిగజారిన నిరాశ్రయిత వర్గాలలో షెడ్యూల్డ్ కులాలు ఉన్నాయి. చారిత్రకంగా, 'అంటరానితనం' అనే అమానవీయ ఆచారం ఈ వర్గాలు తమను తాము కనుగొనడానికి కారణమైన దయనీయమైన స్థితికి మూల కారణం. వారి వెనుకబాటుతనం కేవలం ఆర్థికంగా మాత్రమే కాకుండా సామాజికంగా కూడా ఉంది. అయితే, దళితబంధు అమలు విమర్శలకు గురైంది. ప్రారం భంలో, రాజకీయ ప్రభావాలు వంటి వివిధ కారణాల వల్ల దళిత ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (DICCI) పాల్గొనలేదు. కానీ ఒక్కసారి ఇది పాల్గొన్నాక, హుజురాబాద్‌లో సుమారు 18,000 కుటుంబాలకు లాభం చేకూర్చిన ప్రగతి ఇప్పటికే సాధించబడింది.

## పారిశ్రామిక నాయకులుగా ఎదగాలని..

అయితే దళిత వర్గాల అభివృద్ధి కోసం వివిధ రాష్ట్రాలు వివిధ పథకాలను కలిగి ఉన్నప్పటికీ, వారి దృష్టి కేవలం గ్రాంట్లపై ఉంది. దీనికి బదులుగా, పారిశ్రామిక జోన్లు, రోడ్లు, సౌకర్యాలు, విద్యుత్, నీటి సరఫరా, మురుగు శుద్ధి ప్లాంట్లు వంటి మౌలిక సదుపాయాలను అందించడం కీలకం. అదనంగా, రాష్ట్రానికి సంపదను సృష్టించడానికి రాష్ట్ర జీడీపీకి తోడ్పడటానికి దళిత వర్గాలలో ఉన్న ప్రస్తుత వ్యాపారులను ప్రోత్సహించడం అవసరం. స్థిరమైన ఆర్థిక వృద్ధికి మద్దతు ఇస్తున్న వాతావరణాన్ని పెంపొందించడం ద్వారా, దళిత వర్గం పేదరికం నుండి మాత్రమే కాకుండా గౌరవంతో కూడా అభివృద్ధి చెందుతుంది. ఇలా డీఐసీసీఐ అండతో 20 జిల్లాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించింది. ఈ కార్యక్రమాలు దళిత వర్గాన్ని దళిత బంధు ద్వారా అందించే ప్రయోజనాలు అవకాశాల గురించి విద్యావంతులకు వివరించి వారిని శక్తివంతులను చేశాయి. దళిత బంధు దృష్టి కేవలం దళితులను ఉద్యోగార్థులుగా మలచడం మాత్రమే కాకుండా, వారిని ఉద్యోగ ప్రదాతలు, పన్ను చెల్లింపుదారులు, దేశ నిర్మాణకర్తలుగా మార్చడానికి ఉంది. దళిత వర్గ సభ్యులను భవిష్యత్ పారిశ్రామ నాయకులుగా, టాటా, అంబానీ లాంటి వ్యాపారస్తులుగా ఎదగాలని DICCI ఆశిస్తుంది. ఈ ఆర్థిక శక్తివంత, పారిశ్రామిక విజయకాంక్ష కేవలం ఆకాంక్ష మాత్రమే కాకుండా, మన సమాజం సమగ్ర అభివృద్ధికి కూడా అవసరమైంది.

# నెమలి చీరలో అనసూయ హొయలు







తెలుగు చిత్రపరిశ్రమలో తన ప్రత్యేకమైన స్టైల్, అందంతో తనకంటూ ఓ ఫ్యాన్ బేస్ ను సంపాదించుకున్న అనసూయ భరద్వాజ్, ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్‌లో తన సరికొత్త శారీ లుక్ తో కవ్వించిపోతుంది. ఇటీవల పర్పుల్ బేస్ కలర్ శారీలో తీసుకున్న ఫోటోలను షేర్ చేస్తూ, సాంప్రదాయ లుక్ లో తన అందాన్ని మరింత బాగా హైలైట్ చేసింది. ఆమె పెదవులపై చిరునవ్వు, వినూత్నమైన బ్లౌజ్ డిజైన్ తో ముద్దుగుమ్మ అందరి మనసులు దోచేస్తోంది. అనసూయ ఈ ఫోటోలకు మంచి వింటేజ్ లుక్ ఇచ్చి స్టైలిష్ గా కనిపించారు. ఆమె జ్యూవెలరీ చాయిస్ కూడా ఈ లుక్ ను మరింత మెరుగు పరచింది. బంగారు, వెండి కలర్ కలిపి ఉన్న ఈ శారీలో అనసూయ నెటిజన్లను ఆశ్చర్యపరుస్తూ, సాంప్రదాయానికి మోడ్రన్ టచ్ ను కలిపి తనకే ఉన్న ప్రత్యేకతను చాటిచెప్పారు. మేకప్ సింపుల్ గా ఉండగా, హెయిర్ స్టైల్ కూడా ఆమె శైలిని మరింత మెరుగుపరిచింది. ఈ ఫోటోలను పోస్ట్ చేస్తూ అనసూయ తన అభిమానులకు ప్రత్యేక సందేశం ఇచ్చింది. నెమలి లాంటి అందం అంటూ ఏమోజీలతో తన జీవన విధానాన్ని పంచుకున్నారు. ఆమె ఇచ్చిన ఈ క్యాప్షన్ అభిమానులను ఎంతగానో ఎట్రాక్ట్ చేసింది. మహిళలు కేవలం అందంతో కాకుండా, ధైర్యసాహసాలతోనూ ముందుకు సాగాలి చాలాసార్లు ఆమె తన ఆలోచన విధానం తో స్ఫూర్తి నింపారు. ఈ కొత్త లుక్ తో అనసూయ మరోసారి సోషల్ మీడియాలో సంచలనం సృష్టించింది. అనసూయ ఎక్కడ ఉన్నా, ఏం చేసినా దానిని ప్రత్యేకంగా తీర్చిదిద్దుకుంటూ, తనలోని గ్లామర్ తో పాటు, ఆమెలోని తెలివితేటలతో ఆకట్టు కుంటుంది. ఇక ప్రస్తుతం అన సూయ పలు క్రేజీ ప్రాజెక్ట్ లతో బిజీగా ఉన్న విషయం తెలి సిందే. ముఖ్యంగా పుష్ప 2లో ఆమె ఈసారి మరింత పవ ర్ఫుల్ గా క ని పి ం చబోతోంది.



## చిట్టి నడుమునే చూస్తుంటే..!

ఫెమినా మిస్ ఇండియా 2018 పోటీల్లో హర్యానా రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించిన మీనాక్షి చౌదరి ఫెమినా మిస్ ఇండియా గ్రాండ్ ఇంటర్నేషనల్ 20218 కిరీటాన్ని సొంతం చేసుకుంది. మోడలింగ్ లో రాణించిన చాలా మంది సినిమా ఇండస్ట్రీలో రాణించలేక పోయారు. మిస్ ఇండియా, మిస్ వరల్డ్ గా నిలిచిన వారు కొందరు మాత్రమే సినిమా ఇండస్ట్రీలో ఉన్నారు. మీనాక్షి చౌదరి సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన సమయంలో సక్సెస్ అవ్వడం కష్టమే అని చాలా మంది అనుకున్నారు. అంతా అనుకున్నట్లుగానే మొదట్లో ఫ్లాప్స్ చవి చూసిన మీనాక్షి ఇప్పుడు టాప్ హీరోయిన్స్ జాబితాలో చేరింది. తెలుగులో ఇచ్చట వాహనములు నిలుపరాదు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హీరోయిన్‌గా పరిచయం అయింది. ఆ సినిమా పెద్దగా ఆడలేదు. దాంతో మీనాక్షి గురించి మీడియాలో పెద్దగా చర్చ జరగలేదు. దాంతో మీనాక్షి చౌదరికి టాలీవుడ్‌లో తదుపరి ఆఫర్ వచ్చేనా అనే అనుమానాలు వ్యక్తం అయ్యాయి. లక్కీగా ఖిలాడీ సినిమాలో నటించే అవకాశం దక్కడంతో తన సత్తా చాటింది. ఈ ఏడాది గుంటూరు కారం సినిమాలో సెకండ్ హీరోయిన్‌గా నటించింది. ఆ సినిమా నిరాశ పరచినా మంచి గుర్తింపు మాత్రం తెచ్చి పెట్టింది అనడంలో సందేహం లేదు. తాజాగా దుల్కర్ సల్మాన్ హీరోగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొంది ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'లక్కీ భాస్కర్' సినిమాతో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. మరో రెండు మూడు సినిమాలు సైతం ఈ అమ్మడు నటించగా విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. వచ్చే ఏడాది టాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్గా ఈ అమ్మడు నిలిచే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. అందుకే సక్సెస్ జోష్ తో ఈ అమ్మడు ఫోటోలకు చాలా అందమైన చిరు నవ్వుతో ఫోజ్‌లు ఇస్తుంది. తాజాగా ఒక మీడియా సమావేశంలో పాల్గొన్న సందర్భంగా ఇలా అందంగా ఎల్లో చీర కట్టులో కనిపించింది. సన్నగా నాజూకుగా ఉండే మీనాక్షి చౌదరి చీర కట్టులో భలే అందంగా ఉందని గతంలోనూ పలు సార్లు సోషల్ మీడియాలో కామెంట్స్ వచ్చాయి. ఈసారి ఎల్లో చీర కట్టులో అందమైన స్కిన్ టోన్ తో మీనాక్షి చౌదరి భలే అందంగా ఉందంటూ కామెంట్స్ వస్తున్నాయి. ఆ చిట్టి నడుము ను చూస్తూ ఉంటే మతి పోతుందని, పవన్ కళ్యాణ్ పాడినట్లుగా చిట్టి నడుమునే చూస్తుంటే.. అంటూ పాట పాడాలి అనిపిస్తుంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తు.. అంటూ పాట పాడాలి అనిపిస్తుంది అంటూ నెటిజన్స్ కామెంన్నారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ చిట్టి నడుము మీనాక్షి చౌదరి ఫోటోలను మీరు ఓ లుక్కేయండి. ఇంత అందంగా ఉంటే స్టార్ హీరోల నుంచి పిలుపు రాకుండా ఉంటుందా చెప్పండి.. అందుకే వచ్చే ఏడాదిలో స్టార్ హీరోల సినిమాలకు ఈమె కమిట్ అయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.







## బ్లాక్ డ్రెస్ లో సమంత స్టన్నింగ్ గురూ!

స్టార్ హీరో యిన్ సమంత కొత్త ప్రాజెక్టుల కోసం ఆమె అభి మానులతోపాటు సినీ ప్రియులు ఎంతగానో వెయిట్ చేస్తున్నారు. మళ్లీ సిల్వర్ స్క్రీన్ పై సామ్ టాలెంట్ ను చూసేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. ఏడాది క్రితం విజయ్ దేవరకొండ ఖుషీ మూవీతో సందడి చేసిన అమ్మడు.. ఇప్పుడు సిటాడెల్ హనీ బన్నీ వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. రాజ్ అండ్ డీకే దర్శకత్వం వహించిన ఆ సిరీస్ కోసం అంతా ఎదురుచూస్తున్నారు. బాలీవుడ్ స్టార్ హీరో వరుణ్ ధావన్ కూడా లీడ్ రోల్ పోషించిన సిటాడెల్ సిరీస్.. నవంబర్ 7వ తేదీన స్ట్రీమింగ్ కు రానుంది. గత ఏడాది ప్రియాంక చోప్రా నటించిన హాలీవుడ్ సిరీస్ సిటాడెల్ కు ఇండియన్ వెర్షన్ గా తెరకెక్కింది. అయితే సమంత.. తన లేటెస్ట్ వెబ్ సిరీస్ కోసం చాలా కష్టపడినట్లు ఇప్పటికే మేకర్స్ తెలిపారు. ఆరోగ్య పరంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే షూటింగ్ పూర్తి చేసినట్లు చెప్పారు. సమంత కూడా ఆ విషయాన్ని స్వయంగా చెప్పగా.. సిరీస్ కోసం మార్షల్ ఆర్ట్స్ తో పాటు పలు విద్యలు నేర్చుకున్నట్లు తెలుస్తోంది. రీసెంట్ గా మేకర్స్ రిలీజ్ చేసిన తుఫాన్ సాంగ్ లో అది క్లియర్ గా అర్థమవుతుంది. అదే సమయంలో సామ్ ఓ రేంజ్ లో సిరీస్ ను ప్రమోట్ చేస్తున్నారు. కొద్ది రోజులుగా ముంబైలో ఉండే పలు ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. నెట్టింట ఫ్యాన్స్ తో ముచ్చటిస్తూ.. సిటాడెల్ సిరీస్ పై బజ్ క్రియేట్ చేస్తున్నారు. సిటాడెల్ సిరీస్ స్ట్రీమింగ్ కానున్న అమెజాన్ ప్రైమ్ వీడియో నిర్వాహకులు రీసెంట్ గా ఏర్పాటు చేసిన స్పెషల్ ఫోటో షూట్ లో సామ్ పాల్గొన్నారు. అందుకు సంబంధించిన పిక్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. సమంత బ్లాక్ డ్రెస్ లో వేరే లెవెల్ లో ఉన్నారు. ఒక్క పోజులో ఏ రేంజ్ లో ఆకట్టుకున్నారు. వరుణ్ ధావన్ తో కలిసి అదిరిపోయే పోజ్ ఇచ్చారు. అందులో తన స్కిన్ అండ్ ఫైస్ షోతో మైండ్ బ్లాక్ చేశారు. మరో ఫోటోలో కుర్చీలో కూర్చుని వయ్యారాలు ఒలకబోశారు సమంత. ఓరగా చూస్తూ ఫిదా చేశారు. తన అందాలతో మైమరపించారు. దీంతో నెటిజన్లు క్లీన్ బౌల్డ్ అవుతున్నారు! సామ్ లుక్స్ స్టన్నింగ్ గా ఉన్నాయని చెబుతున్నారు. బ్లాక్ కలర్ డ్రెస్ లో సామ్ అందమే వేరని అంటున్నారు. చూపు తిప్పుకోనివ్వని గ్లామర్ అమ్మడు సొంతమని కొనియాడుతున్నారు. లైక్స్ కొడుతూ సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు.

## మాళవిక.. వ్యాటే గ్లామర్ షో



తెలుగు సినిమా రంగంలో కొద్ది సమయంలోనే విశేషమైన గుర్తింపును సొంతం చేసుకున్న హీరోయిన్లలో మాళవిక శర్మ ఒకరు. 2018లో వచ్చిన 'నేల టికెట్' అనే చిత్రం ద్వారా ఈ అమ్మడు నటిగా పరిచయమైంది. కానీ, ఈ చిత్రం ఆశించిన రీతిలో సక్సెస్ కాలేదు. ఈ క్రమంలోనే రామ్ నటించిన 'రెడ్' మూవీలో హీరోయిన్‌గా చేసింది. ఈ చిత్రంతో ఆమె మొదటి విజయాన్ని ఖాతాలో వేసుకుంది. / టాలీవుల్‌లోకి ఎంట్రీ ఇచ్చిన కొత్తలోనే మాళవిక శర్మ మంచి క్రేజ్ తెచ్చుకున్నా వరుసగా సినిమాలు మాత్రం చేయలేకపోయింది. కానీ, తమిళంలోకి ఎంట్రీ ఇచ్చి అక్కడ వరుస ప్రాజెక్టులతో బిజీ అయిపోయింది. ఇలా ఇప్పటికే తమిళంలో 'కాఫీ విత్ కాదల్', తెలుగులో గోపీచంద్‌తో 'భీమా', సుధీర్ బాబుతో 'హరోం హర' మూవీలు చేసింది. కానీ, ఇవేమీ ఆమెకు సక్సెస్‌ను మాత్రం అందించలేకపోయాయి. కొంత కాలంగా వరుసగా సినిమాలు చేస్తూ సత్తా చాటుతోన్నప్పటికీ మాళవిక శర్మ కెరీర్‌ను సక్సెస్‌ఫుల్‌గా నడపడం లేదు. దీంతో ఆమెకు ఆఫర్లు సన్నగిల్లాయి. అయితేనేం ఈ అమ్మడు సోషల్ మీడియాలో సైతం యమ యాక్టివ్‌గానే ఉంటోంది. ఇందులో సుదీర్ఘ కాలంగా సందడి చేస్తోన్న ఈ ముద్దుగుమ్మ ఎప్పటికప్పుడు తన సినిమా విశేషాలతో పాటు వ్యక్తిగత వివరాలను ఫాలోవర్లతో పంచుకుంటోంది. హీరోయిన్ మాళవిక శర్మ సోషల్ మీడియాలో సుదీర్ఘ కాలంగా హడావిడి చేస్తూనే ఉంటోంది. మరీ ముఖ్యంగా ఈ మధ్య కాలంలో ఈ చిన్నది ఆఫర్లు తగ్గిపోవడంతో దీని ద్వారానే ఫ్యాన్స్‌ను ఫిదా చేస్తోంది. ఇందులో భాగంగానే గ్లామర్ ట్రీట్ ఇస్తోంది. అలా తరచూ ఘాటు ఫోటోలు, వీడియోలను షేర్ చేస్తోంది. తద్వారా మాళవిక శర్మ రేంజ్ మరింతగా పెరిగిపోతూనే ఉంటోంది. టాలీవుడ్ యంగ్ హీరోయిన్ మాళవిక శర్మ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఓ క్రేజీ ఫోటోను షేర్ చేసింది. ఇందులో ఆమె వైట్ కలర్ డిజైనర్ డ్రెస్‌లో స్టన్ అయ్యేలా దర్శనమిచ్చింది. దీంతో ఆమె షేర్ చేసిన ఈ ఫొటోకు నెటిజన్ల నుంచి భారీ స్థాయిలో స్పందన దక్కుతోంది.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com